
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 23 జనవరి 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:196

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు వరల్డ్ ఎకనామిక్ ఫోరం మద్దతు



దావోస్::దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్, C4IR నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు.ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని, సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్సుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన C4IR తెలంగాణ (సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్) పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు. C4IR ఆదర్శవంతమైన మోడల్గా గుర్తింపు సాధించిందన్నారు. పరిశ్రమల అభివృద్ధి ప్రణాళికలో ఉత్తమ పద్ధతులపై C4IR చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల నమూనాను విశ్లేషించారు. CURE, PURE, RARE ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందన్నారు.సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

## గోద్రేజ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్‌తో తెలంగాణ మంత్రుల భేటీ



హైదరాబాద్ డెయిరీ విస్తరణ.. భారత్ ఫ్యూచర్ సిటీలో హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చావోస్:ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ)-2026 సందర్భంగా తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి గోద్రేజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రేజ్‌తో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం, హైదరాబాద్‌లో ఉన్న గోద్రేజ్ క్రీమ్‌లైన్ డెయిరీ ప్లాంట్‌ను రూ.150 కోట్ల పెట్టుబడితో విస్తరించే అవకాశాలపై చర్చించారు. భారత్ ఫ్యూచర్ సిటీ నివాస ప్రాంతంలో భారీ గృహ నిర్మాణాల ప్రాజెక్టులు చేపట్టే అంశంపై మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు (స్కూళ్లు, ఆసుపత్రులు, కమ్యూనిటీ సౌకర్యాలు) ఏర్పాటు చేయడం ప్రభుత్వానికీ, సంస్థకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. నాదిర్ గోద్రేజ్‌ను హైదరాబాద్‌కు రావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

ప్రజా భవన్ లో భోజనానికి రండి
వార్తా 4 లో

# దేవ్‌గూడలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటన

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి: అధికారులకు ఆదేశాలు మంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దేవ్‌గూడ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామస్థులతో నేరుగా ముచ్చటించిన ఉప ముఖ్యమంత్రి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అంగన్‌వాడీ కేంద్రం పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన** గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణాలు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిధుల విడుదలలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.అంగన్‌వాడీ కేంద్రం తనిఖీగ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి, అక్కడ పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్యా సదుపాయాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.ప్రజలతో ముఖాముఖి గ్రామస్థులతో సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, వారి సమస్యలను స్వయంగా విన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని తెలిపారు.అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నిధుల విడుదల, మౌలిక వసతుల కల్పన విషయాల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పి.ఓ. ఐటిడిఏ యువరాజ్ మర్మాట్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాలిబాట నుండి కార్ల వరకు ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాకా.

## హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. మంత్రి దనసరి అనసూయ సీతక్క.



||మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా సేవలందిస్తున్న థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.బుకింగ్ వివరాలు:ఫోన్: 9676320139, 8530004309, 7660939509వెబ్‌సైట్: www.helitaxii.com



ప్రజాబలం

23 జనవరి 2026 శుక్రవారం

## ఇక పెద్దన్న పాత్ర ముగింపేనా

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో విసిగిపోయిన ఐరోపా సమాఖ్య దేశాలు, అమెరికా నాయకత్వంలోని ప్రపంచ వ్యవస్థకు ముగింపు పలికి ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి. బలవంతుల చట్టానికి లొంగిపోకూడదని, బెదిరింపులకు బదులు గౌరవాన్ని కోరుకుంటున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూరప్ స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయం పెరిగిందని ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ తెలిపారు. గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి నాటో కూటమికి చేటుగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిపై విసిగిపోయిన మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. అమెరికా నాయకత్వంలో నడిచే వ్యవస్థకు ముగింపు పలికినట్టు ప్రకటించాయి. యూరోపియన్ నాయకులు ఈ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. రెండోసారి ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేశారని, ఇకపై ప్రపంచం ఆయనకు భయపడి నడుచుకునే రోజులు పోయాయని వారు భావిస్తున్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. 'బలవంతుల చట్టానికి' ఐరోపా సమాఖ్య లొంగిపోకూడదని అన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన 'యాంటీ-కోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్' (వ్యాపారపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనే సాధనం)ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. 'మేము ఎక్కువ వృద్ధిని, ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం.. అంతేకాదు, బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని కోరుకుంటాం. మేము క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటాం' అని ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక ఫోరమ్ వార్షిక సమావేశంలో మెక్రాన్ అన్నారు. గాజా శాంతి బోర్డులో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించడంతో వారిపై 200 శాతం టారీఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారుఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ మార్పుల వేగం, పరిమాణం యూరప్‌లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని ఆమె అన్నారు. 'నూతన స్వతంత్ర యూరప్‌ను నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇది సమయం' అని ఆమె తన ప్రసంగంలో తెలిపారు.బెల్జియం ప్రధాన మంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక కూడలిలో ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొన అతి దారుణమైన పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలని అన్నారు. 'సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి' అని ట్రంప్ సుంకాల బెదిరింపుల గురించి డి వెవర్ వ్యాఖ్యానించారు.'మీరు ఇప్పుడు వెనక్కి తగ్గితే, మీరు మీ గౌరవాన్ని కోల్పోతారు... కాబట్టి మనం ఏకం కావాలి, మీరు లక్ష్మణ రేఖలను దాటుతున్నారని ట్రంప్‌కి చెప్పాలి.. మనం కలిసి నిలబడతామా లేదా విడిపోతామా' అని ఆయన ఒక ప్యానెల్ చర్చలో అన్నారు.అమెరికా నేతృత్వంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ 'ఒక విచ్ఛిన్నాన్ని' ఎదుర్కొంటుందని కెనడా ప్రధాని మార్క్ కార్నీ మరింత సూటిగా వ్యాఖ్యానించారు. 'నేను స్పష్టంగా చెబుతున్నాను: మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నాం... అంతర్జాతీయ నియమాల-ఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మాకు తెలుసు. బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహాయించుకుంటారు. వాణిజ్య నియమాలు అమలులో అసమానంగా వ్యవహరిస్తారు... అంతర్జాతీయ చట్టం నిందితుడి లేదా బాధితుడి గుర్తింపును బట్టి వేర్వేరు కఠినత్వంతో వర్తింపజేస్తారు' అని ఆయన అన్నారు.కెనడా ప్రధానిగా కార్నీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ వ్యవహారశైలిపై పదేపదే హెచ్చరించారు. ట్రంప్ తన దావోస్ పర్యటనలో గ్రీన్‌లాండ్‌పై చర్చించడానికి నాటో సెక్రటరీ-జనరల్ మార్క్ రూట్టే, ఇతర పార్టీలతో సమావేశం కావాలని యోచిస్తున్నట్లు తెలిపారు. కానీ, మంది సంబంధిత పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాకపోవచ్చు. ట్రంప్‌ను కలవడం ఇష్టం లేక డెన్మార్క్ ప్రధాని దావోస్‌కు హాజరు కాలేదు. మెక్రాన్ కూడా అమెరికా అధినేతను కలవకుండానే స్విట్జర్లాండ్ నుంచి బయలుదేరారు. జర్మనీ, యూకే నేతలు కూడా కలిసే అవకాశం లేదు.గ్రీన్‌లాండ్ స్వాధీనం కోసం.. తాను సైన్యాన్ని ఉపయోగించి బలవంతం చేయబోనని.. ట్రంప్ తేల్చి చెప్పారు. కానీ గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌లాండ్ విక్రయానికి నిరాకరిస్తున్న డెన్మార్క్, ఐరోపా దేశాలపై ఆర్థిక ఆంక్షల హెచ్చరికలు జారీ చేశారు. గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికాలో భాగమని.. ప్రపంచ రక్షణ కోసం అది అమెరికాకు అవసరమని వాదించారు. ఈ పరిణామం అమెరికా-ఐరోపా దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది.

## రూ.623 కోట్ల పెట్టుబడితో స్నైడర్ ఎలక్ట్రిక్




విస్తర దావోస్ ::రాష్ట్రంలో స్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంపెనీ తమ యూనిట్లను విస్తరించనుంది. శంషాబాద్ , గాగిల్లాపూర్ లోని రూ.623 కోట్ల పెట్టుబడితో విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ)-2026 లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్నైడర్ కంపెనీ సీఈవో దీపక్ శర్మతో సమావేశమయ్యారు. విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు, గ్రిడ్ ఆధునీకరణ, విద్యుత్ సామర్థం పెంపు, ఇండస్ట్రీయల్ పార్కులు , పట్టణ మౌలిక వసతులకు డిజిటల్ విద్యుత్ నిర్వహణ వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ యూనిట్ల విస్తరణతో ఎలక్ట్రికల్ సేఫ్టీకి సంబంధించి ఎయిర్ సర్క్యూట్ బ్రేకర్లు, మోల్డెడ్ కేస్ సర్క్యూట్ బ్రేకర్లు, కాంటాక్టర్లు, పుష్ బటన్ల తయారీ సామర్థం పెరుగనుంది. స్నైడర్ ఎలక్ట్రిక్‌కు తెలంగాణలోనే 38 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో కృషి చేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో పర్యావరణ పరిరక్షణ కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు.ఇంధన నిర్వహణ, ఆటోమేషన్, ఈవీ భాగాల తయారీలో స్మార్ట్ ఫ్యాక్టరీల విస్తరణపై మంత్రులు చర్చించారు. ప్రస్తుతం దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాల్లో ఒకటిగా తెలంగాణ ఎదిగిందని మంత్రులు తెలిపారు.

## మేడారం జాతరకు రూ. 165 కోట్లతో రహదారుల నిర్మాణం, పటిష్ట

## 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం





హైదరాబాద్, జనవరి 22 : ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

## తెలంగాణ ఏ ఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన







దావోస్:: దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమావేశాల్లో తెలంగాణ ఏ ఐ ఇన్నోవేషన్ హబ్ (రూ×ు)కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది.బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏ ఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏ ఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ . రేవంత్ రెడ్డి మాట్లాడుతూ× యువతకు ఏ ఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించారు.ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏ ఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు.ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్సన్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టు త్వరితగతిన అమలుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.జార్జ్‌టౌన్ యూనివర్సిటీకి చెందిన ఏ ఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏ ఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అనువర్తిత పరిశోధనలకు ఇది దోహదపడనుంది.అలాగే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ (ఐవీజజ)తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్‌ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్‌లపై అవగాహన కల్పించడంతో పాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు.

## సౌర , పవన విద్యుత్ ఉత్పత్తికి ఐనాక్స్ గ్రూప్ ఆసక్తి

దావోస్:తెలంగాణను కాలుష్య రహిత మహానగరంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ఐనాక్స్ గ్రూప్ డైరెక్టర్ దేవాంశ్ జైన్‌తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సోలార్ మాడ్యూల్స్ సహా ఆధునిక, సుస్థిర తయారీ రంగాల్లో సహకార అవకాశాలపై చర్చించారు. ఐనాక్స్ గ్రూప్ తెలంగాణలో సౌర , పవన విద్యుత్ ఉత్పత్తి చేపట్టి, ఆ తర్వాత తయారీ రంగంలోకి విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కాలుష్యం లేని విద్యుత్ (క్లీన్ ఎలక్ట్రిసిటీ) , గ్రీన్ హైడ్రజన్ అందిచాలనే ప్రణాళికలు ప్రభుత్వం రూపొందిస్తున్నది అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. డేటా సెంటర్ల నుంచి అధిక స్థాయిలో పునరుత్పాదక విద్యుత్ అవసరం పెరుగుతోందని చెప్పారు. నూతన తెలంగాణ ఎనర్జీ పాలసీ కింద అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా క్యూర్ ప్యూర్ రేర్ (జఖ=జు-ా్ఖ=జు--=ూ=జు ) ఫ్రేమ్‌వర్క్ ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ , హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

# నా భారత్-నా ఓటు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 22 :** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్-నా ఓటుఃఃఅనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు.ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు,ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని,ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని,బ్యాంకులు, పోస్టాఫీసులు,రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో,కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని,ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం.,వి.వి.ప్యాట్, పోస్టల్ బ్యాలెట్,పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్,ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, ర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలని, సంబంధిత ఫోటోలు,వీడియోలను ఆయా శాఖల సోషల్ మీడియా ఖాతాలలో అప్ లోడ్ చేయాలని, ఈ నెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఓటరు దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని,అధికారులు,యువత, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# వేములవాడలో దొంగతనం కేసులో నిందితుల రిమాండ్.

### గంజాయి తాగుడు కి అలవాటు పడి ఇండ్లల్లో దొంగతనాలు చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.

### 50 గ్రాముల గంజాయి, 11 గ్రాముల బంగారం మరియు 160 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం.

### వివరాలు వెల్లడించిన వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల మరియు పాజుల్ నగర్ గ్రామంలో గత శనివారం రాత్రి జరిగిన దొంగతనంలో నిందితులను పట్టుకొని రిమాండ్కు పంపినట్లు వేములవాడ ఏఎస్పి రిత్విక్ సాయి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ శనివారం రాత్రి వట్టెంల కు చెందిన ఎగుర్ల హరిణి మరియు ఫాజూల్ నగర్ కు చెందిన ఏడు మేకల లాస్య శ్రీ మరియు చిన్న లచ్చయ్య ఇంటికి తాళం వేసి ఉన్న ఈ మూడు ఇండ్లలో దొంగతనం జరగక మరియు అదేవిధంగా వేములవాడ పట్టణంలోని సాయి నగర్, ఇస్లాం నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనం జరగగా పోలీసులు కేసు నమోదు చేసి ఆధారాలు సేకరించి వేగంగా నిందితులను పట్టుకొని గురువారం రోజున రిమాండ్ కు పంపడం జరిగింది అని ఇద్దరు నిందితులైన ఆడపు రవికుమార్ చోర్ రవి తండ్రి శ్రీనివాస్ (25) కులము పద్మశాలి, బి వై నగర్ సిరిసిల్ల మరియు ఎనుగందుల పవన్ చందు తండ్రి రమేష్ (25) కులం పద్మశాలి గుండ్లపేట జగిత్యాల జిల్లా ప్రస్తుతము వేములవాడకు చెందిన ఇద్దరు నిందితుల వద్ద నుండి దొంగలించబడిన బంగారం, వెండి వస్తువులను మరియు గంజాయి కూడా స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించడం జరిగింది. ఈ కేసులో సిరిసిల్లకి చెందిన వంశీకృష్ణ పరారీలో ఉన్నాడు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి, సతీష్ కానిస్టేబుల్ లను ఏఎస్పీ రిత్విక్ సాయి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంట వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్సై వెంకట్రాజం పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన వారిలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు కట్టుబడి ఉంటాం తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్




హైదరాబాద్ జనవరి 22; పేదల ఆకలి తీర్చే పథకం ఃఃమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నిఃః అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని, తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం నాడు గాంధీభవన్ లో జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలమైన తాము పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పేదల ఆకలి తీర్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ అమలు చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. వెనకబడిన తరగతుల( బీసీల) బిడ్డల భవితవ్యానికి అలుపెరగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఆరాధ్య దైవం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ ఆశయాలు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ లక్ష్యాల మేరకు ఆ లక్ష్యాలను చేరుకునే వరకు, తమ పోరాటం కొనసాగిస్తామని ఇందుకు పార్టీలోని కిందిస్థాయి కార్యకర్తలు సహకరించి రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వరకు నడిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఐసిటి ఓబీసీ కోఆర్డినేటర్లు లేక్ రామ్ సాహు, జి, సంజయ్ పాలాజీ , కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్, పాల్గొని తమ సందేశాలు అందజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగ జాతీయ అధ్యక్షులు అనిల్ జైహింద్ జారీ చేసిన ఆదేశాల మేరకు, కార్యక్రమాన్ని రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, స్థాయిలో సక్రమంగా సమర్థవంతంగా నిర్వహించి అమలు చేయడం జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. భాగ్యనగరంలో త్వరలో జరిగే జాతీయస్థాయి ఓబీసీ మహాసభకు లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ హాజరుకానున్నారని, ఇందుకు మనం పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలకాలని సమావేశంలో తీర్మానం చేశారు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించినందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి సభా సమావేశం హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేసింది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు ( బీసీలకు) ఓబీసీలకు నిబద్ధతతో సేవలు అందజేసిన నాయకులకు విస్తృత ప్రాతినిధ్యం కల్పించేందుకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వెనుకబడిన తరగతుల కు ప్రభుత్వ నామినేటెడ్ పదవులు 42 శాతం కేటాయింపుకు కృషి చేస్తామని దానికి అత్యున్నత ప్రాధాన్యత కల్పించడం తమ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లాల బాధ్యులు, పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించాలి బిజెపి పార్టీ పదాధికారుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్ జనవరి 22 భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్ర కమిటీల పనితీరుతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించి నాలుగు నెలల ఫలితాలను సమీక్షించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో వివరించాలని రాంచందర్ రావు గారు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా అనుబంధ విభాగాల పనితీరుపై కూడా రాంచందర్ రావు గారు సమీక్ష చేశారు. బిజెపి అగ్రనేతలతో రెండు ఉమ్మడి జిల్లాలకు ఒకటి చొప్పున ఐదు భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సింగరేణి, నైనీ కోల్ టెండర్ల విషయంలో రాష్ట్రం కోరితే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. సీబీఐ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం నుండి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరగాలని బీజేపీ డిమాండ్ అని చెప్పారు. గతంలో దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన పెట్టుబడులు ఎక్కడ పెట్టారో, ఎంతమందికి ఉద్యోగాలు లభించాయో, అనే విషయాలు ప్రజలకు చూపించాలని సవాల్ విసిరారు. ఇప్పటికి రెండుసార్లు దావోస్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడులపై వైట్ పేపర్ (శ్వేతపత్రం) విడుదల చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మానవతా సేవలను మరింత విస్తృతం చేయాలి రాజ్ భవన్ లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశం లో గవర్నర్



హైదరాబాద్ జనవరి 22 రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశం లోక్ భవన్ (రాజ్ భవన్ )లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు విష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు.లోక్ భవన్లో నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశంలో రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ గారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందించే మానవతా సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, రక్తదానం, పోషణ వంటి రంగాల్లో రెడ్ క్రాస్ పాత్రను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర ఏజీఎం ను త్వరలో ఏర్పాటు రెడ్ క్రాస్ సొసైటీ యాక్టివిటీస్ విస్తరణ, రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచేలా కార్యాచరణ శాశ్వత సభ్యత్వ నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం జరిగింది. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ను మరింత బలోపేతం చేసి యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని గవర్నర్ గారు స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులు నిర్వహించాలి ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ ఇంఛార్జ్ చైర్మన్ యం. దాన కిషోర్, క్ష్మ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనితారామచంద్రన్ ఐఏఎస్, విమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డైరెక్టర్ శృతి ఓజా ఐఏఎస్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆయెషా మస్రత్ ఖణం ఐఏఎస్, ఎడ్యుకేషనల్ స్పెషల్ సెక్రటరీ : జి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్ వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు రాష్ట్ర పాలక మండలి సభ్యులు సాయి చౌదరి పాల్గొని, వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు, శాశ్వత సభ్యుల జాబితా, నివేదికను గవర్నర్ గారికి వివరించారు.ఈ సమావేశంలో పలు జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు, రాష్ట్ర పాలక మండలి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి వీసీతో మంత్రి లోకేష్ భేటీ

దాంవోస్ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో 8-10 తరగతుల విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్ లో భాగంగా వాతావరణ మార్పులపై అవగాహన, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్ లైన్ కోర్సులను ప్రారంభించండి. ఏపీలోని యూనివర్సిటీలతో కలిసి జాయింట్ రీసెర్చి, కరిక్యులమ్ డెవలప్ మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ చేంజీలపై నిర్మాణాత్మక ఒప్పందానికి చొరవ చూపండి. సౌతాంప్టన్ ? కేంబ్రిడ్జి మోడల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు డెడికేటెడ్ స్కాలర్ షిప్ లు, ఫాస్ట్ ట్రాక్ అడ్మిషన్ల ద్వారా ప్రోత్సాహం కల్పించండి. ఏఐ, డేటా సైన్స్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికలపై జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్ ల కోసం ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ, తిరుపతి వంటి సంస్థలతో కేంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించండి. భారత్ లో కేంబ్రిడ్జి విద్యాసంస్కరణలకు అనుగుణంగా ఏపీ విశ్వవిద్యాలయాల కోసం ఫ్యాకల్టీ డెవలప్ మెంట్, అధునాతన బోధనా పద్ధతులపై ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు

# ప్రజా భవన్ లో భోజనానికి రండి

## నేను రెండుసార్లు వచ్చాను, మీరు నాకు భోజనం పెట్టారు నాతో పాదయాత్రలో నడిచారు

## గంగుబాయితో ఆవిడ గ్రామంలో ముఖాముఖి నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా సీఎల్పీ నేతగా నాడు భట్టి విక్రమార్క పీపుల్ స్పాట్స్ పేరిట పాదయాత్ర చేశారు. ఆ క్రమంలో అనేక గ్రామాలు తిరిగారు. గ్రామస్తులతో కూర్చొని మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు, పాదయాత్ర సందర్భంగా ఆయా గ్రామస్తులు భట్టి విక్రమార్కతో అడుగులో అడుగు వేశారు. ప్రజా ప్రభుత్వం వస్తుంది మళ్లీ రావాలని నాడు దీవించి పంపారు. వారి దీవెనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల విజ్ఞప్తులను ప్రత్యేకంగా నమోదు చేసుకున్న డిప్యూటీ సీఎం వాటిని దాదాపు పరిష్కరించారు. ఈ నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపేందుకు తిరిగి తాను పాదయాత్ర ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా తాను పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం దేవుగూడ గూడెంలోలక్ష్మీబాయి, గంగు భాయ్ తనకు ఆనాడు భోజనం పెట్టడమే కాదు, తనతో పాటు కొన్ని కిలోమీటర్ల మేర నడిచారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తిరిగి ఆ గూడానికి వెళ్లారు. వారందరినీ పిలిచి పక్కన కూర్చోబెట్టుకుని నాటి ఫోటోలు చూపిస్తూ ఆనాటి విషయాలను గుర్తు చేశారు. తాను కూర్చున్నది, వారు చెప్పిన సమస్యల గురించి ప్రస్తావించారు. ఇళ్ల సమస్య, డ్రైనేజీ వాటర్ సమస్య, పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలను, విద్యుత్ పరిష్కరించారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులతో కలిసి ఆయన గూడెం గ్రామస్తులతో భేటీ అయ్యారు ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, పిఎసిఎస్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.



ఆరోజు పాదయాత్రలో నాకు గంగుబాయి, లక్ష్మీ భాయ్ ఇద్దరు భోజనం పెట్టారు నా చేతిలో చేయి వేసి కొన్ని కిలోమీటర్లు నడిచారు, ప్రభుత్వం వస్తుందని ఆశీర్వదించి పంపారు. వారు ఆశీర్వదించినట్టుగా ప్రజా ప్రభుత్వం వచ్చింది వారిద్దరిని హైదరాబాదులో నేను ఉంటున్న ప్రజాభవన్ కు భోజనానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాను. వారు హైదరాబాద్ కు వచ్చేందుకు, తిరిగి వెళ్లేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తానని తెలిపారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ రైసింగ్... క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ .. మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరీస్.. పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శామ్ సింగ్... బద్రీనాథ్.. సుభాష్.. ఆఫరజ్

# బస్సు యాత్రపై జగన్ కొత్త రాజకీయ వ్యూహం..



గుంటూరు, జనవరి 22, వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ వ్యూహంలో కీలక మార్పులు చేయబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా మళ్లీ ప్రజల్లోకి వెళ్తానని, మరోసారి పాదయాత్ర చేపడతానని గత ఏడాది జులైలో జగన్ స్వయంగా ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిర్ణయాన్ని ఆయన పునరాలోచన చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో 2019 ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగన్‌కు భారీ విజయమే దక్కింది. కానీ ఈసారి అదే ఫార్ములాను కొనసాగించాలా? లేదా కొత్త మార్గం ఎంచుకోవాలా? అన్న అంశంపై ఆయన ఆలోచిస్తున్నట్లు టాక్ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో ఇప్పుడే పాదయాత్ర ప్రారంభించడం వ్యూహపరంగా సరైనదా? అన్న ప్రశ్న వైసీపీలో చర్చకు వచ్చింది. ఒకవైపు పాదయాత్ర చేస్తే ప్రజల్లో నిరంతరం ఉండొచ్చు. మరోవైపు అంత సుదీర్ఘ కాలం అదే విధానంలో కొనసాగడం కష్టమేనని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన ప్రణాళికను మార్చుకున్నారని సమాచారం. పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టి తక్కువ సమయంలోనే రాష్ట్రం అంతా పర్యటించాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు.వైసీపీ వర్గాల ప్రకారం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పూర్తిగా కొనసాగించడం లేదని ప్రజల్లో అసంతృప్తి ఉందని పార్టీ అంచనా వేస్తోంది. ఇలాంటి సమయంలో ప్రజల మధ్యకు వెళ్లడం వల్ల పార్టీకి మళ్లీ ఊపు వస్తుందని భావిస్తున్నారు. అయితే పాదయాత్ర లాంటి దీర్ఘకాలిక కార్యక్రమం కంటే, బస్సు యాత్ర ద్వారా ప్రతి జిల్లా, ప్రతి మారుమూల ప్రాంతాన్ని త్వరగా కవర్ చేయొచ్చన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు.ఈ ఏడాది మొత్తాన్ని బస్సు యాత్రకే కేటాయించి, గ్రామ స్థాయి వరకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారని సమాచారం. ఇందుకోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పార్టీ నేతలకు సూచనలు ఇచ్చినట్లు కథనాలు వస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆరంభంలోనే జిల్లాల పర్యటనలు ఉంటాయని వైసీపీ ప్రకటించింది. కానీ అధినేత పాదయాత్ర చేస్తానన్న ప్రకటనతో కార్యకర్తలు అదే ప్రధాన కార్యక్రమంగా భావించారు. ఇప్పుడు బస్సు యాత్ర ప్రతిపాదన తెరపైకి రావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ పెద్దగా ప్రజల్లోకి రాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆయన బెంగళూరు లో ఎక్కువ సమయం గడపడం, తాడేపల్లిలో ఉన్నప్పుడు ఎక్కువగా పత్రికా సమావేశాలకే పరిమితమవడం వల్ల పార్టీకి ఆశించిన లాభం దక్కలేదన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం ఏర్పడి కేవలం 19 నెలలే కావడంతో కొంత సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే జగన్ ఇప్పటివరకు వేచి చూశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ జగన్ రాజకీయ ప్రస్థానంలో పాదయాత్రకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 2014 ఓటమి తర్వాత ఆయన చేపట్టిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019లో ఆయనను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. దాదాపు 3,648 కిలోమీటర్ల మేర సాగిన ఆ యాత్ర అప్పట్లో జనంతో జగన్‌ను మమేకం చేసింది. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్నికల ఫలితాల తర్వాత తాను నిత్యం ప్రజల్లోనే ఉంటానని, ప్రతి నెలా జిల్లాల్లో పర్యటిస్తానని జగన్ ప్రకటించినప్పటికీ, గత ఏడాది కాలంగా ఆయన ఎక్కువగా తాడేపల్లి నివాసానికే పరిమితమయ్యారు. వారం వారం బెంగళూరు వెళ్లి వస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన సందర్భాలు తక్కువ. దీంతో ప్రత్యర్థుల నుంచి విమర్శలు రావడమే కాకుండా, పార్టీ కార్యకర్తలు కూడా కొంత డీలా పడ్డారు. ఇప్పుడు జగన్ స్వయంగా పాదయాత్ర ప్రకటన చేయడంతో, గ్రామస్థాయి నేతల్లో మళ్లీ కదలిక వస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభించబోతున్న జగన్ ముందు కొన్ని కీలక సవాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాల్సి ఉంటుంది. ఓటమితో నిరుత్సాహపడి ఇతర పార్టీల వైపు చూస్తున్న నేతలను ఆపి, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ముఖ్యం.మొత్తానికి, జగన్ నిర్ణయం వైసీపీలో ఒక కొత్త ఆశను చిగురింపజేసింది. రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకు పాదయాత్ర వారి రాజకీయ విజయాలకు వెన్నెముకగా నిలిచింది. మరి 2027లో ప్రారంభం కాబోయే ఈ రెండో విడత మహా పాదయాత్ర జగన్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి.ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇక ఆలస్యం చేయకుండా జిల్లాల పర్యటనకు సిద్ధం కావాలని జగన్ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బస్సు యాత్ర నిజమైతే, వైసీపీ రాజకీయాల్లో ఇది మరో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సార్..ఈ సారైనా అవకాశం ఇవ్వండి


## అధినేతకు వేడ్కోలు

కాకినాడ, జనవరి 22, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక అంతర్గత భేటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో, పలువురు సీనియర్ నేతలు ఆయనను వ్యక్తిగతంగా కలిశారు. ఈ సమావేశాలు బయటకు సాధారణంగానే కనిపించినా, లోపల మాత్రం తీవ్రమైన ఆవేదన వ్యక్తమైందని సమాచారం."సర్? ఉద్యోగం వదిలేసి పార్టీ కోసం వచ్చాను. 25 ఏళ్లుగా సేవ చేస్తున్నా. నన్ను ఒక్కసారి గమనించండి" అంటూ ఒక నేత భావోద్వేగానికి లోనయ్యారు. మరో నేత "గత ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా టికెట్ త్యాగం చేశాను. ఇప్పుడు కూడా పట్టించుకోకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేను" అని విన్నవించారు. ఇలా ఒక్కొక్కరు తమ సమస్యలను, త్యాగాలను చంద్రబాబు ముందు ఉంచారు. బయటికి చెప్పకపోయినా, లోపల వారి ఆకాంక్ష ఒక్కటే అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆ ఆకాంక్ష..త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లు. మొత్తం నాలుగు సీట్లు ఖాళీ అవుతున్న నేపథ్యంలో, అందులో కనీసం రెండు సీట్లు టీడీపీకి దక్కే అవకాశం ఉందని అంచనా. ఈ రెండు సీట్ల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు ఈ రేసులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో ఒక ఎస్సీ నాయకుడు కూడా ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. గతంలో పోలీస్ ఉద్యోగాన్ని వదిలేసి టీడీపీలో చేరిన ఈ నేత, పార్టీ కోసం నిరంతరం పనిచేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి అయినా తనకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో చంద్రబాబును కలిసినట్లు తెలుస్తోంది.మరోవైపు, ఒక మాజీ మంత్రి తన డిమాండ్‌ను బలంగా వినిపించినప్పటికీ, బహిరంగంగా మాత్రం ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పార్టీలో చర్చ నడుస్తోంది. ఎవరు నేరుగా "నాకు రాజ్యసభ సీటు కావాలి" అని చెప్పకపోయినా, తమ సేవలు, త్యాగాలు, సామాజిక సమీకరణలు అన్నీ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం.ఈ భేటీలు జరిగిన రెండు రోజుల తర్వాతే ఈ వ్యవహారం బయటకు రావడం విశేషం. అప్పటివరకు ఎవరి భేటీ వారిదే అన్నట్టు నిశ్శబ్దంగా సాగింది. అయితే ఇప్పుడు ఈ రాజ్యసభ సీట్ల అంశం టీడీపీలో కొత్త చర్చకు తెరలేపింది. చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, సామాజిక సమతుల్యతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారు, పార్టీకి విధేయత చూపిన వారిని ఎలా ఆదరిస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది. రానున్న రోజుల్లో ఈ అంశం పార్టీ అంతర్గత రాజకీయాలను మరింత వేడెక్కించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# ముంబై తరహాలో విశాఖ...

విశాఖపట్టణం, జనవరి 22, సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ముంబై తరహాలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఏపీ నుంచి అధికారుల బృందం ముంబైలో పర్యటించింది. సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ విధానాలను అధ్యయనం చేసింది. ఆ విధానాలను ఇక్కడ అమలు చేసేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్నం రూపురేఖలు త్వరలోనే మారిపోనున్నాయి. ముంబై తరహాలో విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నేషనల్ గ్రోత్ హబ్‌లో భాగంగా, విశాఖపట్నాన్ని గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం ముంబైలో విజవంతమైన సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ తరహా విధానాలను ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తోంది.మరోవైపు విశాఖ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద.. కైలాసగిరి, భీమిలి మధ్య బే సిటీని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. విశాఖపట్నం 2.0ను భోగాపురం విమానాశ్రయం వరకు విస్తరించాలని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం చుట్టూ ఏరోసిటీ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లడానికి.. ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం జనవరి 12, 13 తేదీలలో పట్టణ అభివృద్ధి నమూనాలను అధ్యయనం చేయడానికి ముంబైని సందర్శించింది. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా ల్యాండ్ మానిటైజేషన్, ఈఓఎ ప్రీమియంల ద్వారా నిధులు ఎలా సమకూర్చుకోవాలో వీరు అధ్యయనం చేశారు.ఈ సందర్శనలో భాగంగా సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆర్థికంగా స్వయం సమృద్ధిని ఎలా సాధించాయనే దానిపై అధ్యయనం జరిపారు. అలాగే ప్రతిపాదిత భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ 2.0 ప్రాజెక్టులకు బెంచ్‌మార్క్‌లుగా నవీ ముంబై, (నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ఇన్ఫ్లుయెన్స్ నోటిఫైడ్ ఏరియా) నమూనాలను అధ్యయనం చేశారు. మరోవైపు ప్రస్తుతం దాదాపు రూ. 14,000 కోట్ల వార్షిక బడ్జెట్‌తో పనిచేస్తుంది, ఎక్కువగా భూమి, రియల్ ఎస్టేట్ ఆధారిత ఆదాయాల ద్వారా నిధులు సమకూరుస్తుంది.మరోవైపు నీతి ఆయోగ్ ఇటీవల డెవలపింగ్ విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ యాజ్ గ్లోబల్ ఎకనమిక్ హబ్ అనే పేరుతో నివేదికను విడుదల చేసింది, ఈ ఎకనమిక్ రీజియన్.. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను కవర్ చేస్తుంది. నీతి ఆయోగ్ నేషనల్ గ్రోత్ హబ్ కార్యక్రమం కింద విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ ఎంపిక చేశారు. మరోవైపు ముంబై నుంచి నేర్చుకున్న వాటి ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ల్యాండ్ వాల్యూ క్యాప్చర్, ల్యాండ్ మానిటైజేషన్ పాలసీలను అనుసరించనుంది.ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్ వైజాగ్ 2.0 ఆలోచన చేస్తున్నారు. దక్షిణాన విశాఖపట్నం ఓడరేవు నుంచి ఉత్తరాన భోగాపురం విమానాశ్రయం వరకు 200-250 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ఆలోచన చేస్తున్నారు. అలాగే వైజాగ్ బే సిటీని 40 చదరపు కిలోమీటర్ల ఇంటిగ్రేటెడ్ కోస్టల్ హబ్‌గా ప్రతిపాదించారు. కైలాసగిరి, భీమిలి మధ్య 25 కి.మీ తీరప్రాంతాన్ని వాటర్‌ఫ్రంట్ నగరంగా మార్చాలని ఆలోచనలు చేస్తున్నారు.మరోవైపు మధురవాడ, కాపులుప్పాడ, ఆనందపురంలోని ఐటీ, డేటా సెంటర్ హబ్‌లు, భోగాపురం ఏరోసిటీ, వైజాగ్ బే సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా విశాఖ రూపురేఖలు మారుతాయని భావిస్తున్నారు

# ప్రైవేట్ బస్సులో మంటలు,ప్రయాణికులు సురక్షితం



పాలకొల్లు స్థానికుల అప్రమత్తతతో బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. సంబంధిత వివరాలకు వెళితే పాలకొల్లు నుండి హైదరాబాద్ కు కావేరీ ట్రావెల్స్ పేరుతో ఉన్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం అర్ధరాత్రి బయలుదేరింది బయలుదేరిన కొంతసేపటికి బస్సు రేర్ ఇంజన్లో మంటలు చెల రెగడంతో స్థానికులు గుర్తించి వెంటనే డ్రైవర్ ను అప్రమత్తం చేశారు. కంగారు పడ్డ ప్రయాణికులు బస్సు నుండి దిగి భయంతో వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న రవాణా శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని బస్సులో ప్రయాణికులను మరొక బస్సులో ఎక్కించారు. ఏసి కంప్రెసర్ వద్ద బెల్టు తెగి షార్ట్ సర్క్యూట్ తో మంటలు వచ్చాయని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదం ఏమి జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# టీడీపీ గూటికి పిల్లి...

రాజమండ్రి, జనవరి 22, వైసీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్పార్టీ మారే ఆలోచనతో ఉన్నారా? టిడిపిలో చేరుతారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారా? అందుకే సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తున్నారా? త్వరలో ఆయన ఎందుకు చంద్రబాబును కలవనున్నారు? పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే ఆసక్తికర చర్చ నడుస్తోంది. నిన్నటికి నిన్న ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో వైసిపి హయాంలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు.

గృహ నిర్మాణంలో భాగంగా కోట్లాది రూపాయలు అప్పట్లో పక్కదారి పట్టించారని ఆరోపణలు చేశారు. మరో నాలుగు నెలలు రాజ్యసభ పదవీకాలం ముగియడం, సొంత పార్టీ నేతలపై బోస్ ఆరోపణలు చేయడంతో.. ఆయన పార్టీ మారుతారని ప్రచారం మొదలైంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు తర్వాత జగన్ వెంట అడుగులు వేశారు సుభాష్ చంద్రబోస్. 2014 ఎన్నికల్లో ఓటమి చవి చూశారు. 2019 ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ విషయంలో ప్రయోగం చేశారు జగన్. ఆయన సొంత నియోజకవర్గాన్ని కాదని మండపేట టిక్కెట్ ఇచ్చారు. రామచంద్రపురం నుంచి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను రంగంలోకి దించారు. అయితే రామచంద్రపురం నుంచి వేణుగోపాలకృష్ణ గెలిచారు. మండపేట నుంచి సుభాష్ చంద్రబోస్ ఓడిపోయారు. అయితే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు జగన్ బోస్ కు. అలా ఎమ్మెల్సీగా ఉన్న బోస్ ను మంత్రిని కూడా చేశారు. అయితే ఇంతలో మండలిని రద్దు చేయాలని ఆలోచన చేశారు. ఈ క్రమంలోనే బోస్ను రాజ్యసభకు పంపించారు. ఆయన రాజీనామా చేసిన మంత్రి పదవిని చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు ఇచ్చారు. అయితే ఎంపీగా ఉన్న బోస్ కు, మంత్రిగా ఉన్న వేణుగోపాల కృష్ణ మధ్య విభేదాలు నడిచాయి.రాజ్యసభ సభ్యుడిగా ఉండడంతో సుభాష్ చంద్రబోస్ కు మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం చిక్కలేదు. పైగా రామచంద్రపురం నియోజకవర్గ బాధ్యతల విషయంలో ఆయన అసంతృప్తితో ఉన్నారు. మరో ఆరు నెలల్లో రాజ్యసభ పదవి కూడా ఖాళీ కానుంది. ఇప్పుడు ఏదో ఒక పొలిటికల్ ప్లాట్ఫారం కావాలి. అందుకే పిల్లి సుభాష్ చంద్రబోస్ ఇప్పుడు సౌండ్ చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు గృహ నిర్మాణ అవినీతి ఆయనకు గుర్తుకు రాలేదు. ఇప్పుడు అదే అంశాన్ని పట్టుకొని సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారు.

సీఎం చంద్రబాబును కలుస్తానని చెబుతున్నారు. తద్వారా టిడిపిలో ఎంట్రీ కి సిద్ధమని సంకేతాలు పంపిస్తున్నారు.

మరి తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో ఎలా స్పందిస్తుందో చూడాలి. అటు వైసిపి నాయకత్వం సైతం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# ఏపీ వైపే అంతర్జాతీయ సంస్థలు

విజయవాడ, జనవరి 22, దావోస్ ల ప్రపంచ పెట్టుబడుల సదస్సు జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. పరిశ్రమలతో పాటు సంస్థల ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. అయితే ఈసారి ఇండియాలోని పలు రాష్ట్రాల నుంచి ముఖ్యమంత్రులతో పాటు కీలక మంత్రులు వెళ్లారు. దాదాపు పదికి పైగా పెవీలియన్లు ఏర్పాటు చేశారు. అయితే ఇవన్నీ ఒకే చోట ఉండడం విశేషం. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల మధ్య పెట్టుబడుల కోసం ఆసక్తికర పోటీ నడుస్తోంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య పోటీ ఆరోగ్యకరంగా ఉంది. అయితే భారీ ఆఫర్ వచ్చింది. విశాఖలో లక్ష కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ఆర్ఎంజెడ్ సంస్థ ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతుంది. అయితే పొరుగున ఉన్న తమిళనాడు వాసులు ఈ అవకాశం చేజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధించి ఓ ట్వీట్ వైరల్ అవుతోంది.ఆంధ్రప్రదేశ్ కు మరో భారీ పెట్టుబడి వచ్చింది. విశాఖలో ఆర్ఎంజెడ్ సంస్థ.. కాపులుప్పాడలో ఫేజ్ 1 ఐటీ పార్కులో జిసిసి పార్కు ఏర్పాటు చేయనుంది. ఆ సంస్థ ఎండి మనోజ్ మెండాతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపారు. రాబోయే పదేళ్లలో దాదాపు పది మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. అయితే దక్షిణాది రాష్ట్రాలకు కాదని.. ఏపీకి పెట్టుబడులు రావడం పై.. చెన్నై అప్డేట్స్ పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్ నుంచి ఆసక్తికర ట్వీట్ చేశారు.' బెంగళూరు, హైదరాబాద్ లు చెన్నై ను వెనక్కి నెట్టినట్టేనా? కోయంబత్తూర్ ను విశాఖపట్నం వెనక్కి నెట్టేసింది. దీనికి కారణం ఆఫీసుల కోసం అవసరమైన స్థలం దొరకక పోవడమే. విశాఖపట్నం ఆర్ఎం జెడ్, సత్వా, రహేజా వంటి పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీలను ఆకర్షించగలిగింది. కానీ మన తమిళనాడు ప్రభుత్వం చెన్నైలో కూడా ఈ కంపెనీలను తీసుకురాలేకపోయింది. మరో మంచి అవకాశం చేజారి పోతోంది' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ ట్వీట్ ఉంది. విశాఖకు ఆర్ఎం జెడ్ తరలి వెళ్లడం కోయంబత్తూర్ కు కోలుకోలేని దెబ్బ అని పరోక్షంగా ప్రస్తావించారు.మంత్రి నారా లోకేష్ ఆర్ఎంజెడ్ చైర్మన్ మనోజ్ మెండాతో చర్చలు జరిపారు. ఈ చర్చలు సక్సెస్ కావడంతో ఆ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. విశాఖలోని కాపులుప్పాడ ఫేస్ వన్ ఐటీ పార్కులో జిసిసి పార్క్ ఏర్పాటు చేయనుంది. 50 ఎకరాలలో 10 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం కలిగిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నారు. దశలవారీగా ఈ ప్రాజెక్టును కూడా చేపట్టనున్నారు. ఇందుకోసం 500 నుంచి 700 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు.రాయలసీమలో లాజిస్టిక్ పార్క్.. రాయలసీమలో సైతం ఆర్ఎంజెడ్ గ్రూపు లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించింది. టేకులోడు వద్ద సుమారు 1000 ఎకరాల్లో ఈ లాజిస్టిక్ పార్కు అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులను ప్రారంభిస్తే.. అందుబాటులోకి వస్తే లక్ష ఉద్యోగాలకు సంబంధించి మార్గం సుగమం కానుంది. మరోవైపు ఆర్ఎంజెడ్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన తరుణంలో.. మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.కోయంబత్తూర్ లో ఆర్ఎం జెడ్ పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నా.. ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయలేకపోయిందనేది వీరి వాదన. కర్ణాటక నుంచి ఇటువంటి అభ్యంతరాలు వచ్చాయి. చాలామంది ఐటి నిపుణులు, కంపెనీల నిర్వాహకులు ఇదే మాదిరిగా ట్వీట్ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో తమిళనాడు రాజధాని చెన్నైకు రావాల్సిన కంపెనీలు హైదరాబాద్, బెంగళూరుకు తరలి వెళ్లాయి. ఇప్పుడు కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖకు వెళ్ళిపోతున్నాయి అనేది తమిళనాడు వాసుల ఆవేదన. కోయంబత్తూర్ కు రావాల్సిన కంపెనీలు విశాఖ వైపు చూస్తున్నాయని వారు చెప్పుకొస్తున్నారు. కోయంబత్తూర్ అనేది టైర్ 2 నగరం. అదే స్థాయిలో ఉంది విశాఖపట్నం. అయినా సరే విశాఖకు పరిశ్రమలు వెళ్లిపోతుండడం వెనుక అక్కడి ప్రభుత్వం చూపుతున్న చొరవ కారణమని తమిళనాడు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఏపీ ప్రభుత్వ అనుకూల విధానాలతోనే కంపెనీలు ఏపీ వైపు మొగ్గ చూపుతున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ ఆసక్తికర ట్వీట్ వైరల్ అవుతోంది.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**వచ్చే జనవరి 26 న జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై, బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్ షిప్ తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో ఆయన సమీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జాతీయ పండుగను విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రధాన వేడుకలు జరిగే మైదానంలో స్టేజ్ నిర్మాణం, టెంట్లు, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలన్నారు. వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులచే ప్రదర్శించబడే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించేలా ఉండాలని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితాను పారదర్శకంగా రూపొందించి, ప్రశంసా పత్రాల పంపిణీకి సిద్ధం చేయాలని, ప్రగతి నివేదికలను శాఖల వారీగా అధికారులు రేపట్లోగా డీపీఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు.అనంతరం బోథ్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో పర్యాటక శాఖ స్పాన్సర్ షిప్ తో నిర్వహించనున్న క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తూ అన్ని ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పకడ్బందీగా పనులు చేపట్టి, విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఏవో వర్ణ, డీపీఆర్వో విష్ణువర్ధన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రవి కుమార్, సంక్షేమ శాఖల అధికారులు మిల్కా, రాజలింగం, సునీత, ఈడి మనోహర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేస్లాపూర్ జాతరలో 'నాగోబా దర్బార్'

## ఆదివాసీల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాబలం ప్రతినిధి జనవరి 22, 2026–** ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ప్రసిద్ధ నాగోబా జాతర సందర్భంగా నిర్వహించిన 'నాగోబా దర్బార్' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాగోబా దేవతను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, ఎస్పీ అఖిల్ మహాజన్, మేస్రం వంశీయులు మంత్రికి సాదర స్వాగతం పలికారు. మేస్త్రం వంశీయులు, అధికారులు మంత్రిని శాలువాలతో సత్కరించి నాగోబా చిత్రపటాన్ని అందించారు.నాగోబా జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీ అనంతరం నిర్వహించిన నాగోబా దర్బార్లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, నాగోబా జాతర భారతదేశంలో ఆదివాసీలు నిర్వహించే పండుగల్లో రెండవ అతిపెద్ద జాతర అని పేర్కొన్నారు. ఈ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆదివాసీలు, ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి, సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి రూ. 22 కోట్లునాగోబా దేవాలయ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనతో పాటు ఆలయ పరిసరాల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించనున్నట్లు తెలిపారు. నాగోబా చరిత్ర, విశిష్టత, సాంప్రదాయాలను మంత్రి వివరించారు.ఆలయ సిబ్బందికి ప్రభుత్వ వేతనాలుధూప, దీప, నైవేద్యం పథకం కింద నాగోబా ఆలయంలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందికి ప్రభుత్వం తరపున వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దేవాలయంలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గిరిజన సంప్రదాయ దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందన్నారు.1942 నుంచే కొనసాగుతున్న దర్బార్ – సమస్యల పరిష్కారమే ఉద్దేశ్యం1942 నుంచి కొనసాగుతున్న నాగోబా దర్బార్ ప్రధాన ఉద్దేశ్యం ఆదివాసీల అర్జీల పరిష్కారమేనని మంత్రి స్పష్టం చేశారు. అటవీ భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. అటవీ ప్రాంతాలు రహదారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అలాగే రూ. 13 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు, పోడు భూముల సర్వే వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదివాసీ తెగల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 16,405 ఇండ్లు మంజూరు చేశామని, ఇందుకోసం రూ. 156 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. పీవీటీజీ కుటుంబాలకు ప్రత్యేకంగా 639 ఇండ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఆదివాసీ కనకరాజు కు పద్మశ్రీ లభించింది అని తెలిపారు. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పెందూర్ శాంతాబాయికి ఆహ్వానం లభించిందని వివరించారు. ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతులు, ఆర్ఓఎఫ్ఆర్ (=ాఖీ=) పట్టాల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యా, వైద్యం, రవాణా సౌకర్యం వంటి సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తండాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. అనంతరం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను గిరిజనులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు. అలాగే అటవీశాఖ కు సంబంధించి పాటల సీ డి ని మంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు దర్బార్లో గిరిజన, ఆదివాసి చిన్నారులు చేసిన నృత్యాలు, భద్రాచలం, మధ్యప్రదేశ్ నుండి వచ్చిన ఆదివాసిల సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, పోలీస్ శాఖ అధికారులు, సర్పంచ్ మెస్రం తుకారం, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మేస్రం వంశీయులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.





# కేస్లాపూర్ నాగోబను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేస్లాపూర్ నాగోబ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని నాగోబ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి గారికి పూజారులు, మెస్రం వంశీయులు పూర్ణకుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో నాగోబ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని మంత్రి ప్రార్థించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన కేస్లాపూర్ నాగోబ క్షేత్రం విశిష్టత అపూర్వమని పేర్కొన్నారు. నాగోబ జాతర సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్ మర్మట్, అధికారులు, మెస్రం వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.

# గులాబీ పార్టీలో సిట్ లీక్స్ కలకలం...

హైదరాబాద్, జనవరి 22 ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న విషయాలు, సిట్ లీక్స్ ప్రచారం తారా స్థాయికి చేరుతున్నాయి. తాజా?గా ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ఆ ఎనిమిది గంటల విచారణ ముగిశాక మీడియా సమావేశంలో సిట్ అధికారులపై మాజీ మంత్రి ,బీఆర్ ఎస్ కీలకనేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. హరీష్ మాట్లడిన కొద్దిసేపటికే సిట్ పత్రికా ప్రకటన పేరుతో అవాస్తవాలు నమ్మొద్దంటూ సజ్జనార్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇలా ఒక్క విచారణ వంద అనుమానాలు,మరెన్నో ప్రశ్నలు అన్నట్లుగా హరీష్ రావు విచారణ ముగిసింది. ఇదిలా ఉంటే తాజాగా సిట్ లీక్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. సిట్ విచారణ సందర్భంగా హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు, సిట్ వివరణలకు సంబంధం లేకుండా సరికొత్త వివాదం తెరపైకి తెచ్చాయి సిట్ లీక్స్. ఈ లీకులు ఎవరు చేశారు. ఎందుకు చేశారు. వాస్తవాలేంటి అనే సందేహి?లు కాసేపు ప్రక్కన పెడితే. ఇంతకీ ఆ లీకుల్లో చెప్పిన విషయాలు కారు పార్టీలో తీవ్ర దుమారం రేపుతున్నాయి.సిట్ విచారణ సందర్భంగా నిన్న హరీ?ష్ రావు ఫోన్ ట్యాప్ అయ్యిందనే విషయాన్ని సిట్ అధికారులు హరీష్ రావుకు చెప్పడంతో ఆయన ఒక్కసారిగా షాక్ అయ్యారట. మా ప్రభుత్వంలో నా ఫోన్ ట్యాప్ అవ్వడమేంటి అంటూ సిట్ అధికారుల ముందు ఆశ్చర్యం వ్యక్తం చేశారట. 2018 అసెంబ్లీ ఎన్నికల తరువాత నుండి కొన్ని నెలలపాటు హరీష్ రావు ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పారట. ఎప్పుడైతే తన ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారో అప్పటి నుండి అధికారులు అడుగుతున్న ప్రతీ ప్రశ్నను పేపర్ పై రాసుకున్నారట హరీష్ రావు. నా ఫోన్ ట్యాప్ అయినట్లు మీరే కావాలని సృష్టిస్తున్నారా అంటూ సిట్ అధికారులను హరీష్ రావు తిరిగి ప్రశ్నించారట. ఏ రోజు, ఏ టైమ్ లో తన ఫోన్ ట్యాప్ అయ్యిందో ఆధారాలతో సహా హరీష్ రావుకు వివరించిన అధికారులు, మీకు తప్పుడు సమాచారం చెప్పాల్సిన అవసరం మాకు లేదంటూ సమాధనామిచ్చారట. ఒక్క హరీష్ రావు ఫోన్ మాత్రమే కాదు,తన అనుచరుల ఫోన్లు కూడా గత ప్రభుత్వంలో ట్యాప్ చేసినట్లుగా సిట్ అధికారులు హరీష్ రావుకు ఆధారాలతో సహా వివరించినట్లుగా సిట్ లిక్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.సిట్ లీక్స్ లో హరీష్ రావు ఫోన్ ట్యాప్ అయిన విషయం బయటకు రావడంతో సొంత పార్టీలో? తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. బీఆర్ ఎస్ పార్టీలో కేసీఆర్ తరువాత పార్టీని అన్నీ తామై నడిపించింది కేటీఆర్ ,హరీష్ రావు అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు హరీష్ రావు ఫోన్ ట్యాప్ చేయాల్సిన అవసరం ఎవరొకొచ్చింది. హరీష్ రావు సీక్రెట్ సంభాషణలు వినాలని ఎవరనుకున్నారు. పార్టీలో? తనకు తెలియకుండానే హరీష్ పై కన్నేసిన వ్యక్తి ఎవరు అనేది గులాబీ దళంలో ప్రకపంనలు రేపుతోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధితుడిగా హరీష్ మారాడంటే, పార్టీలో అంతలా ప్రభావితం చేసిన కీలక నేతపైనే చర్చనడుస్తోంది. ఈ లీకులు కేటీఆర్ , హరీష్ రావు మధ్య గ్యాప్ కు కారణమతాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఇంతకీ ఈ సిట్ లీక్స్ బీఆర్ ఎస్ లో కేటీఆర్ , హరీష్ రావు మధ్య చిచ్చు పెట్టడం ద్వారా పార్టీకి హరీష్ ను దూరం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారా , లేక హరీష్ రావు ఫోన్ ట్యాప్ జరిగిందా అనే విషయాలు సిట్ అధికారులే నిర్ధారించాల్సి ఉంది.

# రేవంత్ స్ట్రాటజీనా... గులాబీ వాగ్ధాటా...

హైదరాబాద్, జనవరి 22 ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత నాటి టీఆర్ఎస్ పటిష్టతకు అప్పటి సీఎం కేసీఆర్ చాలా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ముఖ్యంగా తమ పార్టీ ఏర్పడిందే టీడీపీ నుంచి కాబట్టి, టీడీపీ ఉనికి లేకుండా చూసుకున్నారు. నయానో, భయానో టీడీపీ నేతలను తమ పార్టీలో చేర్చుకుని పదవులు కట్టబెట్టారు. టీడీపీని తెరమరుగు చేయడం ద్వారా.. టీఆర్ఎస్ పదేళ్లపాటు అధికారంలో ఉండేలా చూసుకోగలిగారు.

అయితే.. రాజకీయాలు మారుతూ వచ్చాయి.ప్రస్తుతం కాంగ్రెస్ సీఎంగా రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నారు.రేవంత్ రెడ్డికి .. కేసీఆర్ స్ట్రాటజీలపై పక్కాగ అవగాహన ఉంది. 2029 ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావాలంటే.. బీఆర్ఎస్ సమస్యల్లో కొట్టుమిట్టాడాల్సిన అవసరముంది. అంటే ఆ పార్టీని దెబ్బతీయగలగాలి. అందులో ఇప్పటికే కొంతవరకూ సక్సెసయ్యారు కూడా. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ సహా పలు కేసులు కత్తుల్లా బీఆర్ఎస్ నేతల మెడలపై వేలాడుతున్నాయి. అయితే ఇది చాలదు .. ఇంకా చాలా చేయాలన్నది రేవంత్ స్ట్రాటజీగా కనిపిస్తోంది.అందులో ముఖ్యమైంది బీఆర్ఎస్ ను బలహీన పరచడం. దానికి గతంలో బలంగా ఉండి ఇప్పుడు .. నిస్తేజంగా మారిన పార్టీలను తిరిగి చిగురింపజేయడం.. అందులో భాగంగా ఇప్పటికే కమ్యూనిస్టులకు( ప్రాధాన్యమిస్తున్నారు. ఆయా పార్టీలతో కలిసి సభల్లో పాల్గొంటున్నారు కూడా. ఇప్పుడు రాష్ట్రంలో ఉనికే కనుమరుగైన టీడీపీని కూడా కాస్త చిగురింప చేస్తే.. బీఆర్ఎస్ లోని కొందరు నేతలు? అటువైపు వెళ్లే అవకాశముంటుంది. ఆమేరకు వారి బలం కాస్త తగ్గితే.. అది వచ్చే ఎన్నికల్లో తమకు మేలు చేస్తుందన్నది రేవంత్ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.ఆ స్ట్రాటజీలో భాగంగానే బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చేయాలని సీఎం హోదాలో ఉండి సీఎం రేవంత్ రెడ్డి.. టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చినట్లు కనిపిస్తోంది. దీన్ని బీఆర్ఎస్ కూడా గట్టిగానే ఎదుర్కొంటోంది.

రేవంత్ రెడ్డి ఇప్పటికే అమరావతి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారంటూ ఎదురుదాడి చేస్తోంది.

ఇదే సందర్భంగా మళ్లీ తెలంగాణ సెంటిమెంట్, ఉద్యమ పార్టీ అంటూ పాత అంశాల్ని ప్రస్తావిస్తోంది. మరి.. రేవంత్ స్ట్రాటజీ వర్కవుట్ అవుతుందా..? బీఆర్ఎస్ వాగ్దాటి గెలుస్తుందా..? వేచి చూడాల్సిందే?!

# వరంగల్‌లో ఉమెన్ కమాండో ఫోర్స్ రుద్రమ

వరంగల్, జనవరి 22 వరంగల్‌లో మహిళా శక్తికి ప్రతీకగా 'రుద్రమ' కమాండో బృందం సిద్ధమైంది. తెలంగాణలోనే తొలిసారిగా రూపుదిద్దుకున్న ఈ ప్రత్యేక దళం, కఠిన శిక్షణతో శత్రువుల గుండెల్లో నిద్రపోయేలా తయారైంది. ఉన్నత విద్యావంతులు, క్రీడాకారులతో కూడిన ఈ బృందం.. ఆయుధ శిక్షణతో పాటు ఆత్మరక్షణలోనూ రాణిస్తోంది. అల్లర్లు, బందోబస్తు, కూంబింగ్ ఆపరేషన్లలో వీరు కీలక పాత్ర పోషించనున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళా శక్తికి నిదర్శనంగా, రాణి రుద్రమదేవి వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్నట్లుగా 'రుద్రమ' మహిళా పోలీస్ కమాండో బృందం రణక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వినూత్న ఆలోచనతో.. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్‌లో ఈ ఉమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ రూపుదిద్దుకుంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ శత్రువుల గుండెల్లో నిద్రపోయేలా ఈ బృందానికి కఠిన శిక్షణ ఇచ్చారు.ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగంలో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళా కానిస్టేబుళ్లలో అత్యంత ప్రతిభావంతులైన 21 మందిని ఈ ప్రత్యేక విభాగం కోసం ఎంపిక చేశారు. ఈ టీంలో కేవలం శారీరక ధృడత్వమే కాకుండా, మేధోపరమైన సత్తా ఉన్న వారు కూడా ఉన్నారు. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన వారితో పాటు ఎమ్మెస్సీ, ఎంసీఏ, ఎంబీఏ వంటి ఉన్నత విద్యావంతులు కూడా 'రుద్రమ' సైనికులుగా మారడం విశేషం.రుద్రమ టీంకు అందించిన శిక్షణ సాధారణమైనది కాదు. సుమారు నెలన్నర పాటు దేశంలోని ప్రతిష్టాత్మక ఎన్‌ఎస్‌జీ (బ్లాక్ క్యాట్స్), గ్రేహౌండ్స్ తరహాలో కఠినతరమైన కమాండో ట్రైనింగ్‌ను వీరికి ఇప్పించారు. నిత్యం 10 కిలోమీటర్ల పరుగు, రోప్ క్లైంబింగ్, అడవుల్లో కూంబింగ్ వంటి సవాళ్లను వీరు అధిగమించారు. ముఖ్యంగా ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్ వంటి భారీ ఆయుధాలను వాడటంలో వీరు ఆరితేరారు. కళ్లకు గంతలు కట్టుకుని సెకన్ల వ్యవధిలో వెపన్స్‌ను విడదీయడం, తిరిగి అమర్చడం వంటి 'బ్లైండ్ ఫోల్డ్' విద్యలో వీరు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు.కేవలం యుద్ధ తంత్రాలే కాకుండా.. ఆపద సమయాల్లో తోటి వారిని రక్షించడం, మ్యాప్ రీడింగ్ ద్వారా అడవుల్లో గమ్యాన్ని చేరడం వంటి సాంకేతిక అంశాల్లోనూ వీరికి పట్టు సాధించారు. కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలతో పాటు మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానంలోనూ శిక్షణ పొందారు. బాంబులను నిర్వీర్యం చేయడం వంటి ప్రాణాంతకమైన పనులను కూడా వీరు అలవోకగా చేసేలా తీర్చిదిద్దారు.ఈ శిక్షణ పొందిన మహిళా కమాండోలు తమ అనుభవాలను పంచుకుంటూ.. మొదట్లో ఆయుధాలు పట్టాలంటే భయపడేవారమని, కానీ ఇప్పుడు పురుష కమాండోలతో సమానంగా ఎలాంటి ఆపరేషన్ అయినా చేయగలమన్న ఆత్మవిశ్వాసం కలిగిందని గర్వంగా చెబుతున్నారు. వరంగల్ నగరంలో అల్లర్లు అణచడానికైనా, ప్రముఖుల బందోబస్తుకైనా, అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్లకైనా ఈ 'రుద్రమ' బృందం ఇప్పుడు ఒక శక్తివంతమైన ఆయుధంగా మారింది.

# కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ ఫ్రీ జంక్షన్

హైదరాబాద్, జనవరి 22 కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం నెలరోజుల్లో ప్రారంభం కానుంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతితో, రూ.1090 కోట్లతో ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సాయిల్ టెస్ట్ జరుపుతున్నారు. నిర్వాసితులకు టీడీఆర్ ఇచ్చేందుకు అంగీకరించారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు.కేబీఆర్ పార్క్ ప్రాంతంలో ట్రాఫిక్ మామూలుగా ఉండదు. ఈ సమస్య పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని తీసుకున్న నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. మరో నెలరోజుల్లోగా ఈ పనులు ప్రారంభం అవుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతి లభించడంతో పనులు త్వరలోనే మొదలవుతాయని భావిస్తున్నారు. రెండేళ్లలో ఈ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఈ ప్రతిపాదిత ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంలో భాగంగా నేల పరీక్షలు జరుగుతున్నాయి. ఇవి హెచ్-సిటీ ( హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రోగ్రామ్ కిందకు వస్తాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేబీఆర్ పార్క్ చుట్టూ ఉండే భారీ ట్రాఫిక్‌ను తగ్గించవచ్చు. ముఖ్యంగా ఐటీ కారిడార్ వైపు అంటే మదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, మణికొండ వైపు వెళ్లే ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.ఎందుకంటే.. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10, 12, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, మాసాబ్ ట్యాంక్ మార్గాల్లో నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. మరీ ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ఆఫీసు సమయాల్లో గంటల తరబడి వాహనాలు రోడ్ల మీద నిలిచిపోతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని భావించిన సర్కార్.. ఈ మార్గంలో సిగ్నల్ ఫ్రీ జంక్షన్ల కోసం 6 ఫ్లైఓవర్లు, 6 అండర్‌పాస్‌ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.ఇందుకు గాను ప్రభుత్వం రూ. 1090 కోట్ల వ్యయానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాంతాన్ని సిగ్నల్ ఫ్రీ కారిడార్‌గా అభివృద్ధి చేయడం వల్ల వాహనదారుల ప్రయాణ సమయం చాలా వరకు తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. సంవత్సరన్నర క్రితమే నేల పరీక్షలు చేసినా.. భూసేకరణ ఇబ్బందుల వల్ల ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు.ఈ క్రమంలో తాజాగా బల్దియా.. ప్రాజెక్టు వల్ల ఆస్తులు కోల్పోతున్న వారికి టీడీఆర్ ఇస్తామని హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో ప్రస్తుతం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి సంబంధించి సాయిల్ టెస్టింగ్ ప్రక్రియను ముమ్మరం చేశారు. దీని ఆధారంగా ఫ్లైఓవర్ల డిజైన్, నిర్మాణ విధానం, పిల్లర్ల ఎత్తును ఖరారు చేయనున్నారు. మరో రెండు రోజుల్లోనే సాయిల్ టెస్టింగ్ పూర్తి కానుందని, ఈ నేపథ్యంలో వచ్చే నెలలో నిర్మాణానికి సంబంధించిన పనులు మొదలుపెట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.ఈ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం వల్ల సామాన్య ప్రజలతో పాటు కొన్ని వాణిజ్య సంస్థలు కూడా తమ ఆస్తులను కోల్పోతున్నాయి. ఈ క్రమంలో అధికారులు వీరికి పరిహారం గురించి ఒప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ నగదు పరిహారం కోరితే అక్కడున్న మార్కెట్ రేటుకు 2 రెట్లు ఎక్కువ ఇవ్వనున్నారు. లేదంటే టీడీఆర్ కోరితే మార్కెట్ విలువకు

# రణ్ బీర్ కపూర్ చేతికి ఆర్సీబీ..



ముంబై, జనవరి 22, (న్యూస్ పల్స్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో 10 జట్లు ఉన్నాయి. ఈ 10 జట్లకు అధిపతులుగా కేవలం కార్పొరేట్ దిగ్గజాలు మాత్రమే లేరు. బాలీవుడ్ స్టార్ నటులు కూడా ఐపీఎల్ లో ఆయా జట్లకు అధిపతులుగా కొనసాగుతున్నారు. కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు యజమానిగా షారుక్ ఖాన్ కొనసాగుతున్నాడు. కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టుకు సహజమానిగా ప్రీతి జింటా ఉంది. ఇప్పుడు ఈ జాబితాలో మరో బాలీవుడ్ స్టార్ నటుడు రన్బీర్ కపూర్ చేరిపోయాడు. కపూర్ బెంగళూరు జట్టులో దాదాపు 8 శాతం వాటా కొనుగోలు చేశాడు. ఇందులో రెండు శాతం వాటాను దాదాపు 350 కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేశాడు. మిగతా 6% వాటాను స్టేక్ రూపంలో దక్కించుకున్నాడు. బెంగళూరు జట్టులో వాటాను కొనుగోలు చేయడం ద్వారా.. రన్బీర్ కపూర్ షారుక్ ఖాన్, ప్రీతి జింటా సరసన చేరాడు. బెంగళూరు జట్టు గత సీజన్లో విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. విజేతగా ఆవిర్భవించిన తర్వాత బెంగళూరు జట్టు విలువ అమాంతం పెరిగిపోయింది. బెంగళూరు జట్టును ప్రమోట్ చేస్తున్న కంపెనీ వాటాలను విక్రయించాలని నిర్ణయించుకుంది.గత సీజన్లో విజేతగా నిలిచిన తర్వాత బెంగళూరు జట్టు విలువ భారీగా పెరిగింది. దీపము ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే సామెత తీరుగా బెంగళూరు యాజమాన్యం వ్యవహరించింది. అందువల్లే వాటాలను విక్రయించడం మొదలుపెట్టింది. రన్బీర్ కపూర్ కు క్రికెట్ అంటే చాలా ఇష్టం. ముఖ్యంగా బెంగళూరు జట్టు అంటే మరింత ఇష్టం. పైగా ఇతడికి, విరాట్ కోహ్లీకి బలమైన సంబంధం ఉంది. అందువల్లే అతడు బెంగళూరు జట్టులో 8 శాతం వాటా కొనుగోలు చేశాడు. ఈ కొనుగోలు వెనక విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడని ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈ సీజన్లో బెంగుళూరు జట్టు తరఫున రన్బీర్ కపూర్ ప్రచారం కూడా చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.బెంగళూరు జట్టుకు మొదట్లో యజమానిగా విజయ్ మాల్యా వ్యవహరించారు. కొన్ని సంవత్సరాల వరకు బెంగళూరు జట్టును విజయవంతంగా నడిపించారు. ఆ తర్వాత ఆర్థిక అవకతవకులకు పాల్పడిన కేసులు వెలుగులోకి రావడంతో విజయ్ మాల్యా ఒక్కసారిగా బెంగళూరు జట్టుకు దూరం కావలసి వచ్చింది. ఇప్పుడు బెంగళూరు జట్టును ఓ విదేశీ కంపెనీ ప్రమోట్ చేస్తోంది. ఇప్పుడు ఆ జట్టు విలువ పెరిగిపోయిన నేపథ్యంలో వాటాలను విక్రయించడం మొదలుపెట్టింది. ఈ వాటాలలో 8 శాతాన్ని రన్బీర్ కపూర్ కొనుగోలు చేయడం విశేషం.

# 19 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

హైదరాబాద్, జనవరి 22 తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ హైదరాబాద్‌లో సొంతింటి కల కలిగిన వారి కోసం 289 రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నల్లగండ్ల, మియాపూర్, బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ 1బీహెచ్‌కే, 2బీహెచ్‌కే ఫ్లాట్లను పారదర్శకమైన ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. సింగిల్ బెడ్రూమ్ ధరలు రూ. 13 లక్షల నుండి ప్రారంభం కాగా.. డబుల్ బెడ్రూమ్ ధరలు రూ. 19 లక్షలుగా నిర్ణయించారు. దరఖాస్తుదారులు జనవరి 31 లోపు టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలి. ఫిబ్రవరి 4, 5 తేదీల్లో లాటరీ డ్రా నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు.

ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ నిబంధన కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి ప్రకటన విడుదల చేసింది. మంగళవారం (21-01-2026) నోటిఫికేషన్ జారీ చేస్తూ.. హైదరాబాద్ నగర పరిధిలోని కీలక ప్రాంతాల్లో నిర్మితమైన ఫ్లాట్లను లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ప్రకటించింది.ఈ పథకంలో భాగంగా పోచారం, బండ్లగూడ, మేడ్చల్ మల్కాజ్‌గిరి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న ఫ్లాట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 1బీహెచ్‌కే, 2బీహెచ్‌కే ఫ్లాట్లు వివిధ విస్తీర్ణాల్లో అందుబాటులో ఉండగా.. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ధరలను నిర్ణయించారు. మొత్తం 289 ఫ్లాట్స్‌ను ఈ వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీజీఆర్ఎస్సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. 1బీహెచ్‌కే ఫ్లాట్ల విస్తీర్ణం సుమారు 523 నుంచి 645 చదరపు అడుగులు కాగా.. వాటి ధరలు రెగ్యూలర్ ఫ్లాట్స్‌కు సుమారు రూ. 13 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు నిర్ణయించారు. అలాగే 2బీహెచ్‌కే ఫ్లాట్లు 761 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. రెగ్యులర్ ఫ్లాట్ల ధరలు రూ.19 లక్షలుగా నిర్ణయించారు. ఇక మోడల్ ఫ్లాట్ల ధరలు ఒక చదరపు అడుగుకి రూ.2750 నుంచి రూ. 2500లుగా నిర్ణయించారు.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు ఒక చదరపు అడుగుకి రూ.3200లుగా నిర్ణయించారు.

ప్రతి ఫ్లాట్‌కు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాలతో పాటు పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఫ్లాట్ల కేటాయింపు పూర్తిగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో జరగనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఫిబ్రవరి 4 మరియు 5 తేదీల్లో లైవ్ లాటరీ డ్రా నిర్వహించనున్నారు. ఈ లాటరీ డ్రాను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో.. పూర్తి పారదర్శకత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుడి ఆదాయం నెలకు.. 1బీహెచ్‌కే ఫ్లాట్లకు రూ. 35,000, 2బీహెచ్‌కే ఫ్లాట్లకు రూ. 50,000గా నిర్ణయించారు. వీటితో పాటు.. నో హౌస్ సర్టిఫికేట్ ను డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు.. ప్రాజెక్ట్ సైట్ లో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారు, వారి కటుంబ సభ్యులకు కొత్త జీహెచ్ఎంసీ పరిధిలో ఇల్లు లేదా ఫ్లాట్ ఉండకూడదని కండీషన్ పెట్టారు. వీటితో పాటు.. దరఖాస్తుదారుడు ఒక కుటుంబం నుంచి ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించాలి. ఆస్తిని ఇతరులకు బదిలీ చేయడానికి తప్పనిసరిగా లాక్ ఇన్ పిరియడ్ 5 ఏళ్ల వరకు ఉంటుందన్నారు.ఇక రిజిస్ట్రేషన్ చేసుకునే వారు సింగిల్ బెడ్రూం ఫ్లాట్స్ కు టోకెన్ అడ్వాన్స్ రూ.లక్ష.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు టోకెన్ అడ్వాన్స్ రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి గడువు జనవరి 31 సాయంత్రం 5 గంటల వరకు ఇచ్చారు. లాటరీలో ఎంపిక కాకపోయిన వారికి ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది.ఇక ఈ ఫ్లాట్లు నగరంలోని ఐటీ కారిడార్లు, రాఖీఖీ, మెట్రో, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సమీపంలో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. స్వగృహ వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని.. సందేహాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచామని అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే... పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ధరల మధ్య ప్రభుత్వ ఆధ్వర్యంలో నమ్మకమైన గృహావకాశం పొందే అవకాశంగా ఈ స్వగృహ ఫ్లాట్ల విక్రయం నిలవనుంది. సొంతింటి కలతో ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందని చెప్పవచ్చు.

# సీటీలో రోడ్ల విస్తరణ

హైదరాబాద్, జనవరి 22 హైదరాబాద్ వాసులకు హెచ్ఎండీఏ తీపి కబురు చెప్పింది. నగరం నుంచి ఓఆర్ఆర్ వరకు ట్రాఫిక్ లేని ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్తగా ఎలివేటెడ్ కారిడార్లతో పాటు.. కొన్ని జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టింది. వ ఇప్పటికే చాలా వరకు ప్రాజెక్టులో మొదలు కాగా.. మరికొన్నింటికి టెండర్లను ఆహ్వానించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో భూ స్థాయిలో 4 లైన్ల రోడ్డును.. దాంతో పాటే 6 లైన్ల రోడ్డుతో రెండు భాగాలుగా అనుసంధానం చేసే ప్రణాళికలను హెచ్ఎండీఏ చేపట్టింది. హైదరాబాద్ మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం భారీ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా నగరం మధ్యలో నుంచి ప్రయాణ సమయాన్ని తగ్గించేలా 6 లైన్ల రహదారుల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న 3 లైన్ల రోడ్లను 4 లైన్లుగా మార్చే పనులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.ఐటీ కారిడార్‌లో అత్యంత రద్దీగా ఉండే నానక్‌రాంగూడ నుండి గచ్చిబౌలి వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఇక్కడ సర్వీసు రోడ్డు కాకుండా ప్రధాన మార్గం మూడు వరుసలుగా ఉంది. గచ్చిబౌలి జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ల కారణంగా వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ రహదారిని 4 లైన్ల మార్గంగా మార్చనున్నారు. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 26.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ విస్తరణతో అవుటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం ప్రయాణికులకు సులభతరం కానుంది.కోకాపేట, మణికొండ, పుప్పాలగూడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఎంజీఐటీ నుండి మణికొండ వరకు కొత్త రహదారిని నిర్మించనున్నారు. సుమారు 3.57 కిలోమీటర్ల పొడవునా నిర్మించే ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో 6 లైన్ల రహదారిగా తీర్చిదిద్దనున్నారు. రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టులో రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు, వరద నీటి కాలువలు, ఆధునిక ల్యాండ్‌స్కేపింగ్‌ను ఏర్పాటు చేస్తారు. ఇది పూర్తయితే గండిపేట పరిసర ప్రాంతాల నుండి నగరంలోకి వచ్చే వాహనదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది.బంజారాహిల్స్ ఐసీసీసీ టవర్ నుండి శిల్పా లేఅవుట్ వరకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ నగర రవాణా వ్యవస్థలో కీలక మలుపు కానుంది. రూ. 1,656 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ కారిడార్ ద్వారా బంజారాహిల్స్ నుండి గచ్చిబౌలి వరకు ఎక్కడా సిగ్నల్స్ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ మార్గంలో ఫిల్మ్ నగర్, టీహబ్, ఐటీసీ కోహినూర్ వంటి కీలక జంక్షన్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. భూస్థాయిలో.. ఎలివేటెడ్ విధానంలో 4, 6 వరుసలుగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం ద్వారా హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు దాదాపుగా తొలగిపోనున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సజీవ దహనం

నంద్యాల జిల్లా శిరివెళ్లమెట్ట వద్ద బుధవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు టైరు పేలి, ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మరణించారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్ సజీవ దహనమయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో మంటలు చెలరేగగా, స్థానిక డీసీఎం డ్రైవర్ అద్దాలు పగులగొట్టడంతో 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.

# ఎన్నికలకు రెడీ అవుతున్న పార్టీలు

ఖమ్మం, జనవరి 22 ఖమ్మం జిల్లాలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైనది ఒకవైపు ఎండలు వేడి ఎక్కువవుతుంది మరోవైపు రాజకీయ వేడి ఎక్కువవుతుంది ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఖమ్మం జిల్లాలోని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఏదులాపురం,వైరా, కల్లూరు మధిర,సత్తుపల్లి లో ఎన్నికలు ఇన్చార్జిలను నియమించుకున్నారు.మరోవైపు చాప కింద నీరు లాగా బలంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ సిపిఎం పార్టీలు కూడా సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్ ని ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు వాళ్లకు బలంగా ఉన్నచోట పోటీ చేసి మిగతా చోట్ల ఎవరికి మద్దతు ఇవ్వాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు మిగతా పార్టీలైన బిజెపి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సైతం పోటీలో సిద్ధంగా ఉన్నాము అంటూ క్యాడర్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో మంచి జోష్ లో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే హవా కొన సాగించాలని, బిఆర్ఎస్ పార్టీ కూడా గత వైభవాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా పనిచేసే మంచి ఫలితాలను సాధించాలని వ్యూహారచనలు చేస్తున్నాయి.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ సీపీఐ సిపిఎం పార్టీలు మధ్య పోటీ ఉండగా, కాంగ్రెస్ సిపిఐ కలిసి పోటీ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి, అదేవిధంగా బిఆర్ఎస్ సీపీఎం పార్టీలు కలిసి పోటీ చేసే ఆలోచనలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి అదే దిశగా పావులు కదుపుతున్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మున్సిపాలిటీల్లో క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులు సంకల్పంతో పనిచేస్తున్నారు.రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి నియోజకవర్గంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటికే మంత్రి పలుమార్లు పర్యటించి ఇన్చార్జిలని నియమించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అలాగే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిధిలో ఉన్న మధిర మున్సిపాలిటీలో అన్ని వార్డులతో సహా ఇన్చార్జిలను నియమించి వారితో చర్చించి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇకపోతే వైరా కల్లూరు సత్తుపల్లి మున్సిపాలిటీలలో మంచి పట్టు ఉన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎమ్మెల్యే రాగమయి సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు దయానంద్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు చర్చించి వ్యూహాలను తయారు చేస్తున్నారు.మొత్తం మీద ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో అన్ని వార్డులతో సహా కైవసం చేసుకోవాలని మంచి పట్టుదలతో పని చేస్తున్నారు. మరోపక్క బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి అజయ్ కుమార్ వైరా పై దృష్టి పెట్టి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. మధిరకు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, లింగాల కమల్ రాజు విస్తృతంగా పర్యటించి కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి,కల్లూరు సత్తుపల్లి కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లను ఇన్చార్జిలుగా నియమించి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యవేక్షిస్తున్నారు. ఇలా ఖమ్మం జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో జెండాలు ఎగురవేసేందుకు ఎవరి వ్యూహాల్లో వారు రచిస్తున్నారు. ఖమ్మం అంటే తెలుగుదేశం కంచుకోట అని, కనుక తెలుగు తమ్ముళ్లు ఎవరికి మద్దతిస్తే వాళ్లే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనేది అందరూ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని టిడిపి తమ్ముళ్లు పట్టు ఉన్నచోట పోటీ చేయాలని ఇప్పటికే పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళారు. ఇందుకు టీడీపీ నాయకులు దానికి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈసారి ఖమ్మం జిల్లాలో టిడిపి కూడా పోటీలో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## హనుమకొండ అడిషనల్ కలెక్టర్ ఇంట్లో ముగిసిన సోదాలు

హైదరాబాద్, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి. ఉదయం నుంచి హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడలో తనిఖీలు చేశారు. రూ.100 కోట్ల వరకు అక్రమాస్తులను ఏసీబీ గుర్తించింది. ఏసీబీ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అధునాతనమైన రెండు విల్లాలు, పది ప్లాట్స్, 14 ఎకరాల వ్యవసాయ భూమి, రూ.50 లక్షల బ్యాంక్ బ్యాలెన్స్, మరికొన్ని బినామీ ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది

# మైనర్ బాలికపై అఘాయిత్యం...

## 75 ఏళ్ల వృద్ధుడికి మూడేళ్ల జైలు శిక్ష

రాయచోటి అన్నమయ్య జిల్లాలో మహిళలు, పిల్లల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసుల కృషి మరోసారి ఫలించింది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి కడప పోక్సో కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించింది.

కేసు నేపథ్యం:

రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలిమాబాద్ వీధికి చెందిన షేక్ హరూన్ భాష (75) అనే వ్యక్తి, ఓ మైనర్ బాలికను నమ్మించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాధితురాలి తల్లి 10 ఆగస్టు 2023న ఫిర్యాదు చేయగా, అప్పటి రాయచోటి అర్బన్ ఎస్ఐ పి. నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోర్టు తీర్పు:

ఈ కేసుపై విచారణ చేపట్టిన కడప పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్, సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. ఈ మేరకు నిందితుడికి, 3 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ. 1000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

ఎస్పీ అభినందనలు:

నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జిల్లాలో మహిళలు, పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన శిక్షలు తప్పవు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడటమే మా ప్రథమ ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.

ప్రశంసలు అందుకున్న బృందం:

కొమ్మినేని వేణు గోపాల్: స్పెషల్ పోక్సో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. నారాయణ: సబ్ ఇన్స్పెక్టర్ (తొలి దర్యాప్తు ఫ చార్జిషీట్ దాఖలు) ఎం.ఆర్. కృష్ణ మోహన్: డీఎస్పీ, రాయచోటి సబ్-డివిజన్, బి.వి. చలపతి: సీఐ, రాయచోటి. కోర్టు సిబ్బంది: ఏఎస్ఐ ఎస్. వెంకటేశ్వర్లు (395), పిసి జి. సుధాకర్ (1620), మరియు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ వై. విశ్వనాధ యాదవ్ (2881). ను కేసు దర్యాప్తు నుండి శిక్ష పడే వరకు అంకితభావంతో పనిచేసిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ కొనియాడారు

# మద్యం మత్తులో గొడవ..

## గొడ్డలితో దాడి గౌడవెల్లిలో వ్యక్తి హత్య



మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం రాత్రి గోమారం లక్ష్మారెడ్డి (42) అనే పెయింటర్ హత్యకు గురయ్యాడు. తలపై తీవ్ర గాయాలతో మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో, లక్ష్మారెడ్డి తన ఇంట్లో అద్దెకుంటున్న గొర్రెల కాపరి మలిగ లింగంతో కలిసి మద్యం సేవించినట్లు, ఆ తర్వాత గొడవ జరిగి హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

## "ప్రజా భద్రత పోలీసు బాధ్యత"

మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి.డి. జానకి ఆదేశాల మేరకు గురువారం నాడు జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక గీతాశ్రీ హైస్కూల్లో సురక్ష పోలీసు కళాబృందం, షీ టీం, ఏహెచ్టీయూ టీం, థర్మో కేబుల్స్ లిమిటెడ్ ? శ్రీ రామ చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్చర్ల ఎస్ఐ అక్షయ్ దీప్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో జీవిస్తే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ లక్కీ డ్రా, గిఫ్టులు, లోన్లు, క్యూఆర్ కోడ్లు వంటి మోసాలను నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరానికి గురైతే 1930 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాలబాలికలు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఏహెచ్టీయూ టీం బాల్య వివాహాల దుష్పరిణామాలు వివరించి, అలాంటి ఘటనలు గమనిస్తే 1098 చైల్డ్ హెల్ప్ లైన్కు ఫోన్ చేయాలని కోరారు. షీ టీం సభ్యులు గుడ్ టచ్ ? బ్యాడ్ టచ్, పోక్సో చట్టం 2012 గురించి తెలియజేసి, మహిళలు, బాలికలు ఇబ్బందులు ఎదురైతే షీ టీం నంబర్ 8712659365 ను సంప్రదించాలని తెలిపారు.

## పరీక్షల్లో ఫెయిల్..

### హాస్టల్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్ అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షల్లో ఫెయిల్ అయిన మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిజామాబాద్ నల్లూరుకు చెందిన 18 ఏళ్ల యువతి స్థానిక ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తాజాగా వెలువడిన పరీక్షల ఫలితాల్లో ఐదు సబ్జెక్టులకు గాను నాలుగింట్లో ఫెయిల్ అవ్వడంతో, ఈ ఘటనకు పాల్పడింది. హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.

# ఆహార నాణ్యతలో తేడా వస్తే వేటు తప్పదు

## హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు ఒకే ఆహారం అందించాలి

## ములుగు ఎస్పి సుధీర్ రామనాధ్ కేకాన్



ములుగు తెలంగాణ కుంభమేళా గా పేరొందిన ములుగు జిల్లా మేడారం జాతర విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి అందిస్తున్న భోజన ఏర్పాట్లను గురువారం మేడారంలో పోలీస్ సిబ్బందికి ఏర్పాటు చేసిన మెస్ ను ములుగు జిల్లా ఎస్పీ రామనాధ్ కేకన్ స్వయంగా పరిశీలించారు. మెస్‌లో భోజన నాణ్యతను పరిశీలించి, అన్ని ర్యాంకుల అధికారులు, సిబ్బంది తో పాటు పారిశుధ్య కార్మికులకు కూడా సమానమైన, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు.భోజనం పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ స్థాయి అధికారి స్వయంగా తీసుకునే ఆహారమే బందోబస్తు విధుల్లో ఉన్న ప్రతి సిబ్బందికి అందించాలని ఆహార విభాగం ఇన్‌చార్జ్ అధికారులను ఆదేశించారు.బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి శివమ్ ఉపాధ్యాయ,ఏఎస్పి ఏటూరునాగారం మనన్ బట్,ఎస్బి సిఐ శంకర్, ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింహగిరిపై నేత్రపర్వంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి 'స్వర్ణ పుష్పార్చన'

### భక్తి పారవశ్యంలో మునిగితేలిన భక్తకోటి

### - గోవింద నామస్మరణతో మార్మోగిన సింహాచల క్షేత్రం?

సింహాచలం, కలియుగ వైకుంఠంగా, కోట్లాది మంది భక్తుల ఇలవేల్పుగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దివ్య క్షేత్రంలో గురువారం నాడు "స్వర్ణ పుష్పార్చన" సేవ అత్యంత వైభవంగా, ఆగమ శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ సేవలో పాల్గొని భక్తులు తన్మయత్వం చెందారు.?వైభవంగా ఆరాధన - కనుల పండుగగా అలంకరణ:ఆలయ కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఎన్. సుజాత గారి ఆదేశాల మేరకు, పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరావు గారి పర్యవేక్షణలో ఈ విశేష ఉత్సవం జరిగింది. గురువారం వేకువజామునే అర్చకస్వాములు అప్పన్న స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, నిత్యారాధనలు, ప్రాతఃకాల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై వేంచేపు చేశారు.?వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో (స్వర్ణ పుష్పాలు) అర్చన గావించారు. అర్చక స్వాములు ఒక్కో సువర్ణ పుష్పాన్ని ఆ దేవదేవుని పాదాల చెంత సమర్పిస్తూ, అష్టోత్తర శతనామావళిని పఠిస్తుండగా.. ఆ దృశ్యాన్ని వీక్షించిన భక్తుల మనసు ఆధ్యాత్మిక ఆనందంతో పులకించిపోయింది. పసిడి కాంతుల్లో మెరిసిపోతున్న స్వామివారిని దర్శించుకున్నారు.?ఈ అపురూప వేడుకను కళ్లారా వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని పునీతులయ్యారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. సింహగిరి మాడవీధులన్నీ భక్తుల "గోవింద... గోవిందా" నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

# బీఆర్ఎస్ చేరికలు



హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్చెరు నియోజకవర్గాలకు చెందిన పలువురు కీలక నాయకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హరీష్ రావు వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేసి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు. దీంతో మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి, చెత్త ఎత్తడానికి కూడా నిధులు లేని దుస్థితి నెలకొందని అన్నారు. నిధుల కొరతతో పట్టణాల్లో పారిశుధ్యం లోపించింది. దోమల బెడద పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. స్ట్రీట్ లైట్లు వెలిగే పరిస్థితి లేదు. తాగునీటి సరఫరాలో కూడా కోతలు విధిస్తున్నారు. ఇస్నాపూర్, గుమ్మడిదల వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసిందని అన్నారు. మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడం లేదు. దళిత బంధు, బీసీ బంధు పథకాలను పూర్తిగా పక్కన పెట్టారు. పెన్షన్ల పంపిణీలో కూడా జాప్యం జరుగుతోంది. పేదల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరడం ఖాయం. సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్చెరుతో సహా అన్ని మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది. కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలని అన్నారు.

## ఆపరేషన్ సముద్రయాన్...

చెన్నై, జనవరి 22, (న్యూస్ పల్స్) చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది.అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నైఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు.డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు.అయితే సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

# సాయుధ పోరాటంతో ఆంగ్లేయులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన వీరుడు

## ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ -నేడు ఆయన జయంతి




నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. ఇతని మరణం ఇప్పటికీ ఒక రహస్యంగా మిగిలిపోయింది. సుభాష్ చంద్రబోస్. 23 జనవరి 1897న భారత దేశంలోని ఒడిషా లోని కటక్ పట్టణం లో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు. తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి కూడా ఎన్నికయ్యాడు. తల్లి పేరు ప్రభావతి దేవి. బోస్ విద్యాభ్యాసం కటక్‌లోని రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, ఆపై కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం లోను సాగింది. 1920 లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ ర్యాంకులో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొననారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడు.ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన మహనీయుడు. ఇతని మరణం పై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.బోసు రెండు సార్లు భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీ తో సిద్ధాంత పరమైన అభిప్రాయ భేదాల వలన ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని బోసు భావన. ఈ అభిప్రాయాలతోనే ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. దాదాపు 11 సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డాడు. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి దీన్ని ఒక సువర్ణవకాశంగా బోసు భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయుల పై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మనీ మరియు జపాను దేశాలలో పర్యటించాడు. జపాను సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు మరియు ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యం ను ఏర్పాటు చేశాడు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వం ను సింగపూర్ లో ఏర్పరచాడు.బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ మరియు జపానుతో అతని మిత్రత్వం పై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 18 ఆగస్టు, 1945 లో తైవాన్ లో జరిగిన విమాన ప్రమాదం లో బోసు మరిణించాడని ప్రకటించినప్పటికి, అతను ప్రమాదం నుంచి బయట పడి అజ్ఞాతం లోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. జననం ఉండి మరణం లేని ఏకైక నాయకుడు నేతాజీ

# కేజ్ వీల్స్తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్ పట్టివేత

## రూ.5,000 జరిమానా విధింపు : ఎస్సై చంద్రకుమార్



సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామంలో కేజ్ వీల్స్తో రోడ్డుపై నడుస్తున్న ట్రాక్టర్ను ఎస్సై చంద్రకుమార్ పట్టుకున్నారు. విచారణలో,ఆ ట్రాక్టర్ రంగంపల్లె పరిధిలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన సాగర్రావుదిగా గుర్తించారు. కేజ్ వీల్స్తో ట్రాక్టర్లను రోడ్డుపై నడపడం వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. అందువల్ల ఎవరూ కూడా కేజ్ వీల్స్తో ట్రాక్టర్లను రోడ్లపైకి తీసుకురాకూడదని, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.
పట్టుబడిన ట్రాక్టర్ను తదుపరి చర్యల నిమిత్తం సుల్తానాబాద్ తహశీల్దార్కు అప్పగించగా, తహశీల్దార్ శ్రీ బషీరుద్దీన్ రూ.5,000 జరిమానా విధించారు.


# మహిళా పోలీసును సత్కరించిన హోం మంత్రి అనిత



విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మహిళా కానిస్టేబుల్, సోదరి జయశాంతి, ఆమె కుటుంబసభ్యులను హోం మంత్రి అనితకలిసారు. మంత్రి మాట్లాడుతూ జయ శాంతిని కలవడం సంతోషాన్నిచ్చింది. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే మన పోలీస్ సోదరీమణుల పట్ల నాకు ఎప్పుడూ ప్రత్యేక గౌరవం ఉంటుంది. సంక్రాంతి పండుగ సమయంలో కాకినాడ కెనాల్ రోడ్డులో చేతిలో చంటిబిడ్డతో ట్రాఫిక్ క్లియర్ చేయడంతో పాటు అంబులెన్స్ కు దారి ఇచ్చేందుకు కృషి చేసిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి ని ఫోన్ లో అభినందించచాను. . ఆ సమయంలో నన్ను కలవాలన్న ఆకాంక్షను తెలియజేయగా, గురువారం జయవాడ క్యాంప్ కార్యాలయంలో కలిసి, జయశాంతిని సత్కరించారు. మన రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి పోలీస్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# హిందూ టైగర్, శివసేన పార్టీ వ్యవస్థాపకుడు

## మరాఠీల ఆరాధ్యదైవం బాల్ థాకరే -నేడు ఆయన జయంతి



దాదాపు ఐదు దశాబ్దాల పాటు మహారాష్ట్ర రాజకీయాలలో కాకుండా దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన విలక్షణ వ్యక్తి బాల్ థాకరే. 1950లలో రాజకీయ వ్యంగచిత్రకారుడిగా (కార్టూనిస్టుగా) జీవనం ప్రారంభించిన థాకరే 1960 నాటికి సొంత రాజకీయ వారపత్రికను ప్రారంభించాడు. ముంబాయిలో మహారాష్ట్రేతరుల ఆధిపత్యాన్ని సహించక వారికి వ్యతిరేకంగా కార్టూన్లు వేసేవాడు. ఆ తర్వాత మరాఠా ప్రజల హక్కుల సాధనకై పోరాటం చేయడానికి 1966లో శివసేన పార్టీకి ఏర్పాటుచేశాడు. "మహారాష్ట్ర మహారాష్ట్రీయులకే' అనే ఉద్యమంలో భాగంగా ముంబాయిని వదిలిపోవాలని ప్రవాసులను హెచ్చరించాడు. హిందూత్వను, హిందూ జాతీయవాదాన్ని కూడా బలపర్చాడు. జాతీయ రాజకీయాలలో భారతీయ జనతా పార్టీతో జతకట్టి కీలక పాత్ర వహించాడు. శివసేన పార్టీ స్థాపించిననూ 1995లో మహారాష్ట్రలో ఆ పార్టీ అధికారంలోకి వచ్చిననూ బాల్ థాకరే మాత్రం ప్రత్యక్ష రాజకీయాలలోకి రాలేదు, ఎన్నికలలో పోటీచేయలేడు. పార్టీ అధినేతగానే ఉంటూ పార్టీని నడిపించాడు. వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి కూడా వెనుకంజ వేయలేదు. జనవరి 23, 1926లో పూనేలో జన్మించిన బాల్ థాకరే 86 ఏళ్ళ వయస్సులో నవంబర్ 17, 2012న ముంబాయిలోని తన నివాసం మాతోశ్రీలో మరణించాడు.థాకరే స్థాపించిన ఆంగ్ల పత్రిక సామ్నా, హిందీ పత్రిక దోపహార్ సామ్నాలు సంతాపం ప్రకటించాయి. జాకెట్ పేజీలు, కవర్ పేజీలు కూడా పూర్తి నలుపులో ప్రచురించి ఆ పత్రికలు తమ విచారాన్ని వ్యక్తం చేశాయి. రెండు కవర్ పేజీలు పూర్తి నలుపు రంగులో ప్రచురించడం పత్రిక చరిత్రలో ఇదే తొలిసారి.శివసేన అధినేత బాల్ థాకరే మృతదేహానికి సాయంత్రం ఆరు గంటలకు (నవంబర్ 17) దహన సంస్కారాలు జరిగినవి. సందర్శన కోసం శివాజీ పార్కులో థాకరే మృతదేహాన్ని ఉంచారు. అభిమానుల తాకిడితో శివాజీ పార్కు కిక్కిరిసి పోయింది. ముంబయి రోడ్లు కూడా జనసంద్రమయ్యాయి. 1966లో శివసేన ఆవిర్భావం సందర్భంగా సరిగ్గా బాల్ ఠాక్రే ప్రసంగించిన చోటే ఆయన చితిని ఏర్పాటు చేశారు. దసరా ఉత్సవాల్లో కూడా ఠాక్రే ఇక్కడి నుంచే ప్రసంగించేవారు. ముంబై పోలీసులు 21 తుపాకులు పేల్చి గౌరవ వందనం సమర్పించారు. ఠాక్రే భౌతికకాయం వద్ద మహారాష్ట్ర గవర్నర్ కె.శంకరనారాయణన్, ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చవాన్ పుష్పగుచ్ఛాలుంచి నివాళి అర్పించారు. ఎలాంటి అధికార పదవీ చేపట్టని ఠాక్రేకు పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం విశేషం. మహారాష్ట్ర ప్రజలను కొన్ని దశాబ్దాల పాటు ప్రభావితం చేసినందుకు గౌరవంగా ప్రభుత్వం అధికార లాంఛనాలతో ఠాక్రేకు వీడ్కోలు పలికింది. గతంలో ఎన్నడూ బహిరంగ అంత్యక్రియలు జరగని శివాజీ పార్కులో ఠాక్రే అంత్యక్రియలకు అనుమతిచ్చింది. ముంబైలో 1920లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అంత్యక్రియల తర్వాత బహిరంగ అంత్యక్రియలు జరగడం ఇదే తొలిసారి! శివాజీ పార్కుకు భారతీయ జనతా పార్టీ జాతీయ నేతలు లాల్ కృష్ణ అద్వానీ, అధ్యక్షుడు నితిన్ గడ్కరీ, అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, మేనకా గాంధీ తదితరులు చేరుకున్నారు. 20 లక్షల మందికి పైగా పాల్గొన్న ఠాక్రే అంతిమయాత్ర, అంత్యక్రియలు జనసంద్రాన్ని తలపించింది. గత ఐదు దశాబ్దాల కాలంలో దేశంలో ఒక నేత అంత్యక్రియల్లో ఇంతమంది పాల్గొనడం ఇదే తొలిసారి అని భావిస్తున్నారు.

# గెలుపు గుర్రాలకే టిఆర్‌పి టికెట్లు

## - టిఆర్‌పి సీనియర్ నాయకుడు గుండవేణ స్వామి



పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో పెద్దపల్లి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను పోటీకి నిలుపుతున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు గుండవేణ స్వామి ప్రకటించా రు. జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ సహా మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలలోని అన్ని కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు గెలుపు గుర్రాలకే పార్టీ బి-ఫారాలు అందజేస్తుం దని, నిబద్ధత కలిగిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం పెద్దపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యావంతులు, ఉద్యమకారులు, యువత, మేధావులు ఈ ఎన్నికల్లో పోటీకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి అధికారంలో కి వచ్చాక ప్రజలను, ముఖ్యం గా బీసీలను మోసం చేశాయని విమర్శించారు. బీసీలకు జనా భా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ నటిస్తోందని, కేంద్రంలో ఉన్న బీజేపీ సైతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను వంచిస్తోందని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తున్న ఈ అగ్రకుల పార్టీలకు బుద్ధి చెప్పాలంటే రానున్న మున్సిప ల్ ఎన్నికల్లో వారిని ఓడించాల ని ఆయన కోరారు. కత్తెర గుర్తుపై పోటీ చేసే టిఆర్‌పి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించడం ద్వారానే బీసీ,ఎస్సీ,ఎస్టీ, పేద వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమవు తుందని స్వామి పేర్కొన్నారు. బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికారం లోకి తీసుకురావడం లో జిల్లా ప్రజలు కీలకపాత్ర పోషించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్.. శిక్షగా ట్రాఫిక్ విధుల్లో మందుబాబులు

పెద్దపల్లి మద్యం మత్తులో వాహనం నడుపుతూ పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన కాచాపూర్ గ్రామానికి చెందిన తీగల అజయ్ , చందపల్లికి చెందిన పర్శ తిరుపతి, చిన్నకల్వలకు చెందిన మెరుగు సతీష్, ఖిలావనపర్తికి చెందిన తలారి రాహుల్ లను కోర్ట్ ముందు హాజరుపరచగా పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల రూ.500/- జరిమానా విధించడంతో పాటు, రెండు రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో విచారణ ఎదుర్కొన్న మందుబాబులకు తీర్పుకు అనుగుణంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సమక్షంలో కమాన్, బస్టాండ్ కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రమాదం జరిగితే మీతో పాటు ఎదుటి వారి జీవితాలు రోడ్డున పడుతాయన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు: సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ కరీంనగర్ స్థానిక మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర దేవస్థానంలో రేపటి నుండి (జనవరి 23, శుక్రవారం) ప్రారంభం కానున్న శ్రీ లక్ష్మి, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?గురువారం ఆలయ ప్రాంగణాన్ని సందర్శించిన సీపీ, బందోబస్తు మ్యాప్‌ను నిశితంగా పర్యవేక్షించారు. జనవరి 23 నుండి 29వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ?ఈ సందర్భంగా సీపీ అధికారులతో మాట్లాడుతూ... స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూ లైన్ల వద్ద పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. శ్రీవారి కళ్యాణం జరిగే మండపం వద్ద తోపులాట జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రసాద వితరణ కేంద్రాల వద్ద క్రమశిక్షణతో కూడిన బందోబస్తు నిర్వహించాలన్నారు. మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. ?పర్యవేక్షణకు విచ్చేసిన సీపీకి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ కార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, తిరుమల్, ఖరీముల్లాఖాన్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ పనులను ఫిబ్రవరి చివరికల్లా పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## -గుంజపడుగు సోలార్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షు

మంథని వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న గుంజపడుగు 1 మెగా వాట్ సోలార్ ప్లాంట్ పనులను ఫిబ్రవరి మాసం చివరికల్లా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులో పిఏసిఎస్ మంథని అద్వర్యంలో పిఎం కుసుమ్ ద్వారా రూ.3.80కోట్లతో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ,పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల, సహకార బ్యాంక్ కరీంనగర్ జిల్లా సిఈఓ సత్యనారాయణ రావు, అధికారులతో కలిసి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని మంథని, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్నపేట, నందిమేడారం సహకార సంఘాల ద్వారా 1 మేఘవాట్ సోలార్ పవర్ ప్లాంట్ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇట్టి సోలార్ పవర్ ప్లాంట్ పనులను శరవేగంగా పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభినీచాలని అన్నారు. ముందుగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీజారెడ్డి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అనిల్ కుమార్, కెడిసిసి బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, టీజీ ఎన్ పిడిసిఎల్, టీజీ రెడ్ కో అధికారులు, సోలార్ ప్లాంట్ ప్రతినిధులు, అధికారులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధుల బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది.




గత నెలలో హైదరాబాద్ లో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం భారీగా రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది.మూడు రోజుల వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులోనూ తెలంగాణ ఆశించిన లక్ష్యాన్ని సాధించింది.వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 2026 సదస్సులో పెట్టుబడులకు మించి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ పర్యటనలో ప్రతినిధుల బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. ఏఐ, సస్టైనబిలిటీ, స్కిల్లింగ్ కార్యక్రమాలకు సంబంధించిన పలు అవగాహన ఒప్పందాలు (MoU\T) కుదుర్చుకుంది.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించిన రెండు కీలక సెషన్లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం, హైదరాబాద్ లో వరల్డ్ ఎకనమిక్ ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలనే ప్రతిపాదన కు సానుకూల స్పందన లభించింది.మూడు రోజుల్లో ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక దిగ్గజాలతో 12 ముఖాముఖి సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.పలు కీలక సమావేశాలు, ప్రత్యేక సెషన్ల అనంతరం మూడు రోజుల తెలంగాణ ప్రతినిధి బృందం దావోస్ పర్యటన గురువారం సాయంత్రం ముగిసింది.దావోస్ లో కార్యక్రమాలు ముంగించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూరిచ్ బయల్దేరారు. అక్కడి నుంచి అమెరికా పర్యటనకు వెళుతున్నారు. మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి దావోస్ నుంచి ఇండియా కు తిరుగు పయనమయ్యారు.

# ఓయూటీయే అధ్యక్షుడు ప్రొఫెసర్ మనోహర్పై విధించిన సస్పెన్షన్ను వెంటనే ఉపసంహరించుకోవాలి

## ఎంపీ-బీసీ జెఎసి చైర్మన్ ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ యూనివర్సిటీ అధ్యాపకుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ నిలబడిన సీనియర్, ప్రొఫెసర్ మనోహర్ సస్పెండ్ చేయడం. అత్యంత బాధాకరం, తీవ్ర ఆందోళన కలిగించే చర్యగా భావిస్తున్నామని ఇది మొత్తం తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్యగా భావిస్తున్నట్లు ఎంపీ, బీసీజాక్ రాష్ట్ర చైర్మన్ ఆర్. కృష్ణయ్య అన్నారు. ఒకపక్క బీసీలకు రాజ్యాధికారంలో వాటా కల్పిస్తామని, హక్కులు ఇస్తామని, ఆర్థికంగా బలోపేతం చేస్తామని, విద్యాపరంగా బీసీలకు ఎక్కువ నిధులు

కేటాయిస్తామని, రాజకీయంగా రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వం మరోపక్క ఈ విధంగా బీసీల మీద అణచివేత ధోరణి ప్రదర్శించడం ఎంత మాత్రం తగదు అని అన్నారు. ఈ అన్యాయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

ప్రొఫెసర్ మనోహర్ రెండు దశాబ్దాలకు పైగా అధ్యాపక వర్గానికి నిస్వార్థంగా సేవలందించారు. ఆయన సుమారు 15 సంవత్సరాల పాటు ూటా అధ్యక్షుడిగా, జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రమోషన్లు, జీతభత్యాలు, నియామకాలు, సేవా నిబంధనలు వంటి కీలక అంశాలపై అహర్నిశలు కృషి చేశారు. ముఖ్యంగా, యూనివర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచడంలో ప్రొఫెసర్ మనోహర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా మొత్తం అకడమిక్ సమాజానికి మేలు చేసిన చారిత్రక నిర్ణయం అన్నారు.

తన దీర్ఘకాలిక సేవా ప్రయాణంలో ఎలాంటి వ్యక్తిగత లాభాపేక్ష లేకుండా పనిచేస్తూ, మచ్చలేని నాయకుడిగా అధ్యాపకుల విశ్వాసం, గౌరవాన్ని ఆయన సంపాదించారు.

అలాంటి నాయకుడికి అధ్యాపకుల సమస్యలపై మాట్లాడే హక్కును నిరాకరించడం ప్రజాస్వామ్య స్వరాలను అణిచివేయడమే కాకుండా, అకడమిక్ స్వేచ్ఛను కాలరాసినట్లే. అధ్యాపకులు మరియు వారి ప్రతినిధులు తమ న్యాయబద్ధమైన సమస్యలను లేవనెత్తే హక్కును కట్టడి చేయడానికి ఎవరికీ అధికారం లేదు.

ఈ పరిణామానికి ఉస్మానియా యూనివర్సిటీ పరిపాలనే పూర్తి బాధ్యత వహించాలంటూ ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆయన మీద విధించిన సస్పెన్షన్ను వెంటనే రద్దు చేసి, ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ పరిణామాల నేపథ్యంలో ూటా ప్రస్తుతం ప్రెసిడెంట్గా ఉన్న మనోహర్ ని మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ నాయకులు విద్యానగర్ లోని బీసీ భవన్ లో ఆర్. కృష్ణయ్య కలిసి వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. త్వరలోనే పెద్ద ఎత్తున దీనిమీద ఉద్యమం చేయనున్నట్టు తెలిపారు.

ప్రజాస్వామ్య పాలనకు దిశానిర్దేశం చేసిన సంస్థగా పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఈ విధమైన ఘటన జరగడం సర్వత్రా విస్తృత చర్చకు దారితీస్తోంది. అధ్యాపక సంఘం అధ్యక్షునిపై ఈ చర్య తీసుకోవడం విశ్వవిద్యాలయంలో ప్రజాస్వామ్య నిర్వహణ, అకడమిక్ స్వయం ప్రతి పత్తిపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందని అన్నారు.

అధ్యాపకుల హక్కులు, గౌరవం, ప్రజాస్వామ్య స్వరాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ లేకుండా నిలబడుతుందని, ప్రొఫెసర్ మనోహర్ పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు.

త్వరలోనే బీసీ జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మనోహర్ సస్పెన్షన్ ఎత్తివేయాలని బీసీల హక్కులను కాపాడాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని త్వరలోనే ప్రెస్ మీట్ కూడా ఉంటుందని ఆర్. కృష్ణయ్య తెలిపారు.

# ఆర్టీసీ సిబ్బందిపై కడప డిపిటివో కక్ష సాధింపు చర్య మానుకోవాలి..!

## – బస్టాండ్ భవనంలో ఆర్టీసీ సిబ్బంది రిలే నిరాహార దీక్ష

## – ఎన్ఎంయు డిపో కార్యదర్శి జి.వి..రత్నం

నందికొట్కూరు కడప డిపిటివో దాదాపు మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా కడప రీజినల్ లోని ఆర్టీసీ సిబ్బందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిబ్బందిపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి జి.వి..రత్నం, ప్రెసిడెంట్ ఆర్ .జనార్ధన్, ట్రెజరర్ డి .బుగ్గ నారాయణ లు అన్నారు . గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు . ఈ సందర్భంగా రీజినల్ కమిటీ మెంబర్ పబ్బతి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ వైడియర్ స్వామి లు మాట్లాడుతూ కడప జోన్ లో ఉన్న అన్ని డిపోలలో ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/2019 అమలు చేయాలన్నారు. డ్రైవర్,కండక్టర్ మరియు మెకానికులకు ప్రమోషన్ సంబంధించి న్యాయప్రక్రియ ద్వారా వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జోన్ పరిధి నందు ఉన్న అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. కండక్టర్ పి .లుథియమ్మ ను విధుల నుండి అక్రమంగా తొలగించిన అలిపిరి డిపో మేనేజర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కండక్టర్ కృష్ణ పై కక్ష సాధింపుకు పాల్పడిన వాకాడు డిపో మేనేజర్ మరియు తిరుపతి జిల్లా డిపిటివో లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సిబ్బందికి జీవో ఎంఎస్ 70 చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ దీక్షలో లీగల్ అడ్వైజర్ శ్రీను ,పబ్లిక్ సిటీ సెక్రెటరీ విజయుడు డ్రైవర్ లు కె.వెంకటేశ్వర్లు, మహమ్మద్, కండక్టర్ ఇస్మాయిల్ మహిళా కండక్టర్లు పుష్పావతి, నిర్మల, దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఝార్ఖండ్లో భారీ ఎన్కౌంటర్... పది మంది మావోయిస్టులు మృతి



ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గురువారం పశ్చిమ సింగ్భూం జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు వెల్లడించారు.

ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. కిరీబురు పోలీస్ స్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఈ ఎన్కౌంటర్ ప్రారంభమైంది. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు మీడియాకు వెల్లడించారు.

# సమాజములో దోపిడి వ్యవస్థ సమూలముగా పోవాలి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 జనవరి 2026**బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన మీ సమస్య - మా బాధ్యత, ప్రజలతో - ప్రజలకోసం కార్యక్రమంలో భాగంగా నార్సింగి రోడ్డు వినాయక నగర్, కులీ కుతుబ్ షాయి కాలనీ ప్రాంతాలు పర్యటించడం జరిగినది. దిగువ మరియు మధ్య తరగతి ప్రజానీకంలో భాగముగా ఒక చిన్న కిరాణా షాప్ లో పనిచేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలుని పలకరించి నప్పుడు ఆవిడ బాధ వర్ణనాతీతం, అనారోగ్య రీత్యా తమ కుటుంబ సభ్యుడు ఆసుపత్రికి వెళ్తే నాలుగు లక్షలు ఖర్చయి ప్రభుత్వాలు చెప్పే ఆరోగ్యశ్రీ లేదా ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలు అందక ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కేవలం 45 వేలే నోచుకొని మిగిలిన అప్పు తీర్చడం కోసం 70 ఏళ్ల వయసులో పనిచేసు కుంటున్నానని తెలిపింది. ప్రజా పాలన అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వికసిత్ భారత్ అని చెప్పే కేంద్ర ప్రభుత్వం స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సామాన్యులకు సరైన వైద్య సదుపాయాలు అందజేయ లేని పరిస్థితి నెలకొందని వ్యధను వెళ్లబోసుకున్నారు. నార్సింగి రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాక పోకలతో, దుమ్మూ దుళితో ప్రజల సతమత మోతున్నారని, అందుకు తోడుగా కొన్ని చోట్ల వీధి దీపాలు వెలిగనీ కారణముగా మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జై రామ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, హుసన్, బాలకృష్ణ, రేఖ, విజయ్ తది తరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేస్తే సస్పెండ్కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 22:**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్ వైజర్లను, బిఎల్ ఓలను సస్పెండ్ చేయడం జరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.

గురువారం మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ కార్యాలయంలో ఓటరు జాబిత అనుసంధాన ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ సమీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మన జిల్లా చివరిస్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ వహించి పురోగతి సాధించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. తమ తమ బిఎల్ఓలతో సమావేశమై వారికి ప్రక్రియ పై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత సూపర్ వైజర్లదే అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ పై సింగిల్ నంబరు శాతం ఉండడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు వైద్య, వ్యక్తిగత కారణాల వల్ల హజరు కాని వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర్ఓలు పూర్తి బాధ్యత తీసుకొని సూపర్ వైజర్లకు, బిఎల్ఓలకు రోజువారి లక్ష్యాలను ఇచ్చి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బిఎల్ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి డిప్యూటి కమీషనర్ ఝకీరా సుల్తానా, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తహాసీల్దారు సీతారామ్, ఏఈఐఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వరాలయం 12 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వరాలయం 12 రోజుల హుండీ లెక్కింపు గురువారం రోజున జరిగింది. ఇట్టి లెక్కింపులో నగదు రూపాయలు ఒక కోటి 92 లక్షల 95 వేల 709 రూపాయలు.(1,92,95,709)మిశ్రమ బంగారం: 69 గ్రాములు, మిశ్రమ వెండి: 05 కిలోల 500 గ్రాములు. ఇట్టి హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వాణాధికారి రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమోళి, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు ంగార్డు సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూశారు. మరియు ఆలయ సిబ్బందితోపాటు శివరామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.



# సరైన పత్రాలతో రిజి(స్టేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 22 :** వ్యవసాయ భూములకు సంబంధించి రిజి(స్టేషన్ సమయంలో పత్రాలను పరిశీలించి రిజి(స్టేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండలం రాంపూర్ గ్రామంలో భూముల రీ సర్వే చేయడంపై ద్వారకాపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ జ్యోత్స్న,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి.శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిజాం పాలన సమయంలో భూములు అన్ని వారి ఆధీనంలో ఉండేవని, భూములు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత సీలింగ్,ఇనాం, లావుని పట్టాలు,38-ఈ,పట్టా భూములు వంటి అనేక రకాలుగా విభజించి సర్వే నెంబర్, ఖాతా నెంబర్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమయంలో జరిగిన భూమార్పులకు సంబంధించి న్యాయస్థానాలలో కొన్ని కేసులు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ క్రమంలో జాతీయ రహదారుల విస్తరణలో పోతున్న భూములకు పరిహారం అందించడంలో అసలు పట్టాదారులు,అనుభవదారుల విషయంలో సమస్యలు ఏర్పడి పరిహారం జారీలో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూమి రకాల వారీగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఈ క్రమంలో అందిన దరఖాస్తులలో అర్హులను రికార్డులను సరిచూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ పొందుపరచడంతో,భూముల నమోదు విషయంలో పొరపాట్లు తలెత్తినట్లయితే సదరు దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న దృవపత్రాలతో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు.



పట్టాదారు మరణించినట్లయితే అట్టి భూమి వారసుల పేరిట మార్చేందుకు సరైన పత్రాలు సమర్పించాలని తెలిపారు. అన్ సర్వేయిడ్ భూముల జాబితా క్రింద నమోదు అయిన భూములకు సంబంధించి భూ భారతిలో దరఖాస్తు చేసుకున్నట్లయితే రికార్డులను సరి చూసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యలపై అందిన దరఖాస్తులను వివిధ స్థాయిల వారీగా పరిశీలించడం జరుగుతుందని, పహాని పరంగా భూ వివరాలను నిర్ధారించుకుని మ్యాపు రూపొందించడంలో జాగ్రత్తగా వ్యవహరించాలని,రికార్డులలో వివరాల నమోదు తరువాత సవరించడం కష్టతరమని, నమోదుకు ముందే నిర్ధారించుకోవాలని తెలిపారు. హద్దుల నిర్ధారణ, క్షేత్రస్థాయి పరిశీలన, రెవెన్యూ రికార్డుల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం రేపల్లెవాడ గ్రామంలో గల మహేశ్వరి కాటన్ మిల్లును సందర్శించి పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేయాలని, సకాలంలో రైతుల ఖాతాలలో సంబంధిత నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. తంగళ్ళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న వంటశాల నిర్మాణ పనులు,మరమ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేము అందరూ మీతో ఉన్నాం,ధైర్యంగా ఉండండి అని ఓదార్చారు మాజీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 22 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేటలో మొన్నటి సత్యనారాయణ,రమా దంపతుల విషాద మరణంపై ఊరంతా కదిలిపోయింది.ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మృతుల కుమార్తెలను అల్లుడులను,వారి అన్న తమ్ములను పరామర్శించారు. బాధలో మునిగిన కుటుంబానికి సానత్వం చెప్పిన సురేఖ ప్రేమ్ సాగర్ రావు,ఃఃమీ తల్లిదండ్రులు ఊరికి చాలా ప్రత్యేకులు.మేము అందరూ మీతో ఉన్నాం.ధైర్యంగా ఉండండిఃఃఅని ఓదార్చారు.ఈ ఓదార్పు కార్యక్రమలో జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్,మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,14త్ వార్డ్ అధ్యక్షుడు ఉత్తూరి రవీందేర్ సుగుణకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి..!!

కమాన్ పూర్ (ముస్త్యాల) గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. సుందిళ్ల, ముస్త్యాల యువత కోసం స్వర్గీయ రామగిరి నంబమ్మ మరియు కన్నం బొందయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన భారీ క్రికెట్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు.అనంతరం లావణ్య, నాగరాజు ఆధ్వర్యంలో టీ-షర్టుల పంపిణీ చేయడం జరిగింది.ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్ సభ్యులకు వారు సొంత ఖర్చులతో టీ-షర్టులను పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.నగదు బహుమతుల వివరాలు...యువతను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను ప్రకటించారు:ప్రథమ బహుమతి: రూ. 10,000/- మరియు విజేత ట్రోఫీ.ద్వితీయ బహుమతి: రూ. 5,000/- మరియు రన్నరప్ ట్రోఫీ. ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ముస్త్యాల యువత కృషితో.....సుందిల్ల ,ముస్త్యాల యువత సభ్యులు ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి క్రీడాభిమానులు భారీగా తరలివస్తున్నారు

# స్విమ్స్ ఆధ్వర్యంలో గునపాటిపాళెం, రమణయ్యగారిపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్

## -వైద్యాధికారులు డాక్టర్ బి.రామాంజనేయులు, డాక్టర్ రవిరామ్



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం చిట్టమూరు మండలంలోని గునపాటిపాళెం పిహెచ్సీలో, పాకాల మండలంలోని రమణయ్యగారిపల్లి సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు డాక్టర్ బి.రామాంజనేయులు, డాక్టర్ రవిరామ్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ వై.పోలయ్య, స్థానిక నాయకులు బి.అంకబాబు, మధురెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆబిద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రిజ్వాన్, ఎంపిహెచ్ఈఓ కె.నాగయ్య, సూపర్వైజర్ జి.గీతావాణి, ఎంఎల్ హెచ్ పి సుష్మిత, ఏఎన్ఎంలు మహీరా, చాక్రూన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ.

## మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం.

## ప్రిన్సిపాల్ ఉరుస ఫాతిమా.



**తంగళ్ళపల్లి, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 2026 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్ ను గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉరుస ఫాతిమా, మజీద్ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఆధునిక బోధన పద్ధతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను బలోపేతం చేస్తుందన్నారు. సిరిసిల్ల మస్జీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ సమీ మాట్లాడుతూ విద్యతోపాటు, ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు తదితర మోలిక సదుపాయాలు మైనార్టీ విద్యాలయాలలో అందిస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని పూర్తిగా పాటించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యతోపాటు నైతిక విలువల పెంపకంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ మజీద్ కమిటీ సభ్యులు సంయుద్దీన్, మాజీ సదర్ ఎస్ కే యూసుఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు రాజ్యాంగం.

## భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడపగడపకు రాజ్యాంగం చేర్చాలని లక్ష్యంతో గత మూడు సంవత్సరాలుగా భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ముద్రించిన భారత రాజ్యాంగం ముఖ్య అంశాలు పుస్తకాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించడం అభినందనీయమని అన్నారు. దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగం పై అవగాహన పెంచుకొని, అందులో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలను తెలుసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బహుజనసేన ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక ఆయుధమని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, కర్తవ్యాలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా బహుజనులు, అన్నగారిన వర్గాలు రాజ్యాంగాన్ని చదివి తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడబడినప్పుడే దేశ ప్రజాస్వామ్యం బలపడుతుందని, అందుకే ఇంటింటికి రాజ్యాంగం చేరెలా బహుజనసేన నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీకాంత్, బొడ్డు మహేందర్, సుంకరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు.

## వాహనాలను జాగ్రత్తగా, బాధ్యతతో నడపాలి.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## హాజరైన ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే.

## ఆటో నడిపి అవగాహన కల్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రతి వాహనదారుడు తమ వాహనాన్ని జాగ్రత్తగా, బాధ్యతతో నడపాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల (సడక్ సురక్ష అభియాన్) కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండు వద్ద గురువారం రోజున జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరై ప్రారంభించడం జరిగింది. ట్రాఫిక్ సిగ్నల్ రంగుల లాగా సిద్ధం చేసిన బెలూన్లను, శాంతికపోతలను ఎగురవేశారు. రోడ్డు భద్రతకు సంబంధించిన (స్టికర్లను వాహనాలకు అతికించారు. అనంతరం ప్రభుత్వ విప్ తిప్పాపూర్ బస్టాండ్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కున కోల్పోతే ఆ కుటుంబాలు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడకు వచ్చే రహదారులకు మరమ్మత్తు పనులు చేయిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించిన వారికి పెట్రోల్ బంకు యజమానులు సామాజిక బాధ్యతగా పెట్రోల్ పోయవద్దని కోరారు. శివరాత్రి సందర్భంగా ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు.అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడుతూ వాహనాలు అతివేగంగా నడపవద్దని, మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ల వద్దని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు, ఆటో వారికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని మొదటి గంటలో ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం కింద 25 వేల ఆర్థిక సాయం అందిస్తామని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో తీసుకువెళ్ల వద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు, రోడ్డు ప్రమాదాల సమాచారం ఆటో డ్రైవర్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి రిత్విక్ సాయి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, ఆర్టిఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్, వేములవాడ టి జి ఎస్ ఆర్ టి సి డిపో మేనేజర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడలో జరిగిన హత్య కేసు నిందితుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా చేదించి నిందితులను అరెస్టు చేసినారు. తేదీ:13/01/2026 రోజున కొలకాని సతీష్ అనే వ్యక్తి తీవ్ర గాయాలతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, అక్రమ సంబంధం నేపథ్యంలో పూర్వ ప్రణాళికతో నిందితులు కలిసి సతీష్ పై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులు ఉమ్మారెడ్డి విష్ణు, తండ్రి లచ్చిరెడ్డి (41) నివాసం తిప్పాయపల్లి, ఉమారెడ్డి కృష్ణ రాజు, పెంట సుదర్శన్ సురేష్, మేకల వేణు అందరు కలిసి మద్యం సేవించి, సతీష్ ను కర్రలు మరియు ప్లాస్టిక్ పైప్ తో తీవ్రంగా కొట్టి గాయపరచగా, అనంతరం ప్రమాదం జరిగినట్లు నటిస్తూ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సతీష్ మృతి చెందాడు. నిందితులు ఘటన అనంతరం పరారయ్యారు. సాంకేతిక ఆధారాలు, సెల్ ఫోన్ కాల్ డేటా మరియు విశేష దర్యాప్తు ద్వారా వీరి కదలికలను గుర్తించి, గురువారం రోజు తేదీ: 22/01/2026 నా వేములవాడ పట్టణంలోని సాయి రక్ష దాబా సమీపంలో పోలీసు సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు పంపించడం అయినది. కేసు దర్యాప్తు కొనసాగుతుంది అని వేములవాడ ఏ ఎస్ పి రిత్విక్ సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ పరిధిలోని పాఠశాలలలో కెరీర్ చార్ట్స్ పంపిణీ.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున జాతీయ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దండు వినోద్ స్థాపించిన వీడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో వారు చదవబోయే కోర్సులు, ఆ తర్వాత సాధించగల ఉద్యోగాలపై అవగాహన కల్పించే విధంగా, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచే కెరీర్ చార్ట్స్ ను వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి, వేములవాడ పట్టణం, శాతరాజు పల్లి, తిప్పాపూర్ గ్రామాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు వంగ వంశీకృష్ణ, కార్యదర్శి నెట్టు నవీన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**జోగిపేట నందు తేదీ23.1.2026 శుక్రవారం ఉదయం 11 గంటలకు తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం రాబోవు వార్షిక పరీక్షలలో తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యత మరియు విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుంది కావున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు అందరు కూడా ఈ మెగా పేరెంట్స్ మీటింగ్ కు హాజరై మీ యొక్క అమూల్యమైనటువంటి సూచనలను సలహాలను ఇవ్వవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిత, మేడం కోరడమైనది.....

# 25న జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు రావాలని , డి ఎం ఎచ్ ఓ, తుమ్మల యుగంధర్ కి ఆహ్వానం

**ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు**

**ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ మణి కుమార్**

**ఖమ్మం ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం)**ఈనెల 25న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభకు ముఖ్యఅతిథిగా రావాలని తుమ్మల యుగంధర్ వైద్యాధికారి





రామారావు ని.సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆహ్వానం అందజేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ని కలిసి జిల్లా మహాసభకు తప్పకుండా రావాలని జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులకు శు భాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వై ద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, నారపోగు సుదర్శన్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులను అభినందించిన మార్కెట్ కమిటీ చేర్మన్ ఎంజేఆర్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**సంక్రాంతి సంబరాల్లో భాగంగా నేరడిగుంట గ్రామంలో పట్లోళ్ల రాజు (వైద్యనాథ్) ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టౌర్నమెంట్లో గెలిచిన ఇబ్రాహీం,మరియు రన్నారప్ టీం బత్తిని ప్రణయ్, మరియు క్రీడల్లో పాల్గొన్న ప్రతీ క్రీడాకారులను కలిసి అభినందించడం జరిగిందని ఆందోల్ మార్కెట్ కమిటీ చేర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో జరిగిన వాలీబాల్ టౌర్నమెంట్ రోజున ముందస్తు ప్రణాళికలో భాగంగా తీర్థ యాత్రకు వెళ్లడం జరిగిందని, మేము అక్కడ ఉన్న మా మనసు మన గ్రామం మీదనే ఉందని ఆ లోటు ఎవరు తీర్చలేనిదని అందుకోసమే ఈరోజు మన యువకులను ప్రత్యేకంగా కలిసి, అభినందించిన తర్వాతనే మనసు కుదుట పడిందని చేర్మన్ జగన్ మోహన్ రెడ్డి తన మనసులో మాట చెప్పాడు,యువకులు అందరూ ఇలాగే కలిసిమెలిసి ముందుకు వెళ్లి రాష్ట్ర స్థాయిలో గ్రామానికి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా యువకులను కోరారు,అలాగే యువకులు అడిగిన వెంటనే టౌర్నమెంట్ నిర్వహణకు ఒప్పుకుని ముందుకు వచ్చి, విజయవంతం చేసిన పట్లోళ్ల రాజును,మరియు వారి కుమారుడు సాత్విక్,ను అభినందిస్తూ టౌర్నమెంట్ నిర్వాహకులు, గొల్ల శంకర్,వడ్ల విజయ్, బోయిని నర్సింహులు, కోదండ శేఖర్,మరియు వాక్యాత గా అందరి హృదయాలను గెలుచుకున్న కమ్మరి మహేష్ చారి,సహకరించిన తుక్కపురం నవీన్,కోదండ శేఖర్,డిజె శ్రవణ్ ను అభినందిస్తూ యువకుల వెన్నంటే ఉంటూ విజయవంతం చేసిన సోషల్ వర్కర్ శ్రీదర్ రెడ్డి జగన్ గౌడ్ లను కూడా ప్రత్యేకంగా అభినంచడం జరిగిందని చైర్మన్ జగన్మోహన్ రెడ్డి అన్నారు,ఈకార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు పట్లోళ్ల రాజు,మాజీ సర్పంచ్ లు మైలుగుండ్ల చందులత వీరమల్లప్ప, దోడ్డోళ్ల కిష్టయ్య, మఠం ఉమాపతి స్వామి,పి.శివశంకర్,వరప్రసాద్ ,మెంబర్ కుమ్మరి సంగమేష్,తుక్కపురం నవీన్,బేగరి బాగయ్య,డి. శంకరయ్య,నాగేష్ రిపోర్టర్ నర్సన్న పాండరీ,తో పాటు యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,వాలీబాల్ టౌర్నమెంట్ విజయవంతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు, పట్లోళ్ల రాజు పటేల్......

# విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

**రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషన్ అజయ్ కుమార్**

**సమయపాలన పాటించని వైద్యులపై ఆగ్రహం**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదని, రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్, అజయ్ కుమార్ ఈ సందర్భంగా హెచ్చరించారు, బుధవారం ఆయన జోగిపేట లోని ప్రభుత్వ100, పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన సమయపాలన పాటించని, వైద్యుల పై తీవ్ర అగ్రం వ్యక్తం చేశారు, 22,మంది డాక్టర్లకు, 05, మంది వైద్యులు విధుల్లో ఉండటం పట్ల, ఆయన అసహనం వ్యక్తం చేశారు, డ్యూటీ రిజిస్టర్లు తనిఖీ చేసి, విధులకు రాని డాక్టర్లకు ఆబ్సెంట్ వేసి రిమార్కులు రాశారు, ఈ సందర్భంగా ఆయన వైద్యశాలను, పరిసరాలను పరిశీలించి, రోగులతో మాట్లాడారు, ఆస్పత్రి వద్ద అందుతున్న వైద్య సేవల గురించి, అడిగి తెలుసుకున్నారు, మెరుగైన వైద్య సేవలు అందించేలా, వైద్యులు వైద్య సిబ్బంది, ప్రత్యేకమైన దృష్టి సాధించాలని, ఆయన సూచనలు అందించారు, ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు......



# కోట మర్పల్లి, స్థానిక సంస్థ ల ఎన్నికలకు సిద్ధం, బి.ఆర్.ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ మహమ్మద్ తైసీన్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం కోట మర్పల్లి స్థానిక సంస్థ ల ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి లు విజయనందికి బిఆర్ఎస్ మర్పల్లి మండల నాయకులు ప్రణాళిక బద్ధంగా సిద్ధంగా ఉండి విజయభేరి తెలపాలని కోట మర్పల్లి విలేజ్ ప్రెసిడెంట్ మహమ్మద్ తైసీన్ తెలిపారు, బి ఆర్ ఎస్ సుదీర్ఘపాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు డెవలప్మెంట్స్ జరిగాయని తెలిపారు ఎవరో వచ్చి ఏదో చేస్తారని మార్పు కోరుకున్న ప్రజలందరూ ఈనాడు దిక్కుతోచని స్థితిలో నిరాశకు గురై మళ్లీ సారే కావాలంటూ సర్కారే రావాలంటూ ప్రతి గ్రామాల్లో కేసీఆర్ ను కలవరిస్తున్నారని తెలిపారు మళ్లీ వచ్చేది బి ఆర్ఎస్ ప్రభుత్వం కాబట్టి ప్రజలందరూ బి ఆర్ ఎస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో మర్పల్లి మండలంలో ఎంపిటిసి జడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని కోట మర్పల్లి విలేజ్ ప్రెసిడెంట్ మహమ్మద్ తైసిన్ తెలిపారు

# తెలంగాణ శాసనసభాపతి నీ, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండలరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారికొండల్ రెడ్డి ,వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్ కె ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనా గారి కొండల్ రెడ్డి, మంచి మనసున్న నాయకులు తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నూరేళ్లు ప్రజలకు సేవ చేసే భాగ్యము దేవుడు ఇవ్వాలని కోరుకుంటున్నాను అని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డిసంతోషం వ్యక్తపరిచారు

# చంద్రబాబు హయంలో పడకేసిన ఆరోగ్యశ్రీ

అమరావతి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పడకేసింది. వైద్యం పేదవాడికి అందకుండా పోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూమి, ప్రభుత్వ భవనాలు, పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వం వారే, జీతాలు ఇచ్చేది ప్రభుత్వం కానీ స్కాములు చేసి ఆ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వాళ్లకి ఇస్తున్నాడు చంద్రబాబని మండిపడ్డారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com